నాలుగు పేజీలు ఐ.జి0-1-0

గోలకొండపత్రిక
సంవత్సర చందా ఐ.జి. రు. 25–0–0
ఆరుమాసముల చందా „ „ 13–0–0
మూడు మాసముల „ „ „ 6-12-0

మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు.

మేనేజరు
గోలకొండ పత్రిక

గోలకొండపత్రిక

తెలంగాణమునుండి వెలువడు ఏకైకజాతీయ దినపత్రిక

ఫోన్ నెం. 4280

హైద్రాబాద్ 24-6-54 గురువారం

సాపితము 1925 | రిజిష్టరు నెం. 45 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడి ఎం.ఏ. | సంపుటము 7 | సంచిక 145

24.654
100335

కుంభవృష్టికి 36 గురి మరణం

టోక్యో, జూన్ 23

మధ్య జపానులో ఓక్సాకు దక్షిణ ప్రాంతంలో పడిన కుంభవృష్టికి మొత్తం 36 గురు చనిపోయారు, ఏడుగురు కనబడకుండా పోయారు. ఒక్క టోక్యో ప్రాంతంలోనే 3 వేల యిండ్లు పాడైనవి. వర్షాలవలన విర్పడిన గోతులలో మగ్గురు పూడుకొని పోయారు. చేపలు పట్టడానికి సముద్రానికి వెళ్ళిన 100 మంది కనిపించడం లేదు.

నెహ్రూ-చౌ ఎన్‌లైలచర్చలు అగ్నేయాసియా దేశాలకుతెలిపిరి

భూ సంస్కరణలకై అనుకూల వాతావరణం

సృష్టించడానికి ప్రచార ఉద్యమం ప్రారంభిస్తానని ముఖ్యమంత్రి ప్రకటన

హయిద్రాబాద్, జూన్ 23

కాశ్మీర్‌లోని భూసంస్కరణలను ప్రశంసించిన ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు హయిద్రాబాద్ రాష్ట్రంలో భూసంస్కరణలు అమలు జరపడానికి అనుకూల వాతావరణం సృష్టించడం అవసరమని దానికై ప్రచార ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నానని నేడు వెల్లడించారు.

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు నేడు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ కాశ్మీర్ రాష్ట్రంలోని భూసంస్కరణలను ప్రశంసించారు.

మూడువారాల కాశ్మీర్ పర్యటన అనంతరం నిన్న తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి అక్కడి భూ సంస్కరణలు రైతు యజమానులనే కొత్త తరగతిని సృష్టించిన వన్నారు. భూమి భద్రత ఉన్నందున కాశ్మీర్ రైతులు తమ భూమిపట్ల చాలశ్రద్ధ కనబరుస్తూ తమ రాష్ట్రాభ్యున్నతికై ఉత్పత్తిని అధికం చేయడానికి కృషిచేస్తున్నారు.

హయిద్రాబాద్ భూసంస్కరణలను కాశ్మీర్ సంస్కరణలతో పోల్చుతూ సిద్ధాంతరీత్యా అవి ఒకేవిధమైన వన్నారు. రెండు రాష్ట్రాలు రైతుకు భూమి భద్రతయిచ్చి నిర్ణీత కౌలు కుటుంబ కమతాలు ఏర్పాటుచేసి ఆదనపు భూమిని వసూలు చేసినవి.

అయినా కాశ్మీర్ భూసంస్కరణల ప్రత్యేకాంశం అక్కడ ఆదనపు భూమి నష్టపరిహారంలేకుండా స్వాధీన పరచుకోవడమని ఆయన న్నారు. ఈ విషయంలో భారత రాజ్యాంగం ఆ రాష్ట్రానికి వర్తించదు.

హయిద్రాబాద్ రాష్ట్రంలోని భూసంస్కరణలను ప్రస్తావించి తాము పాటించి ఎలా అమలు జరపగలమనే విషయంపై ఎక్కువ ఆధారపడి ఉంటుందన్నారు. ఇవిఅమలుజరిపేముందు వాటికై అనుకూల వాతావరణాన్ని సృష్టించడం అవసరం. భూమికమీషన్ దాని పనిని పూర్తిచేసిన తరువాత (జూలై మాసాంతానికి పూర్తి చేయవచ్చు) అనుకూల పరిస్థితులిని సృష్టించడానికి తానుప్రచారఉద్యమాన్ని ప్రారంభిస్తానని ముఖ్యమంత్రి వెల్లడించారు.

ఫజులలీ కమీషన్

జూన్ 26వ తేదీన హైద్రాబాద్‌కు రాక

హైద్రాబాద్, జూన్ 23

ఫజలలీ అధ్యక్షతన నియమించబడిన రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ జూన్ 26వ తేదీన బెంగుళూరు నుండి విమానంలో యిక్కడికి వస్తున్నది. కమీషన్ యిక్కడ ఒక వారం రోజులు ఉంటుంది.

కమీషన్ సభ్యులు లేక్‌వ్యూ అతిథి గృహంలో బసచేస్తారు. అక్కడే ప్రజానాయకులు సంస్థల సభ్యులు అధికారులు యితరఉద్యోగులు,ఉద్యోగేతరులను కలుసుకొని వారి సాక్ష్యాన్ని స్వీకరిస్తారు

వారు వచ్చిన తరువాత కచ్చితమైన కార్యక్రమం రూపొందించబడుతుంది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో కూడవారు పర్యటిస్తారని తెలుస్తున్నది.

సర్దార్ స్వర్ణసింగ్

26వ తేదీన జెనీవా ప్రయాణం

కొత్తఢిల్లీ, జూన్ 23

గృహ, సరఫరా, మరియు, పనుల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ సమితి యొక్క ఆర్థిక సాంఘిక కౌన్సిల్ 18 వ సమావేశానికి భారతప్రతినిధి వర్గము నకు నాయకత్వం వహింపగలరు. ఈ ప్రతినిధివర్గం జూన్ 29వతేదీన జెనీవాలో జరుగగలదు.

వీరు కొత్తఢిల్లీ నుండి ఈనెల 26 తేదీన బయలుదేరగలరు. ఇండియన్ స్టోర్స్ డిపార్టుమెంటు మరియు ఇండియా సప్లయి మిషన్‌ల పరిశీలించడానికి వీరు లండన్ మరియు వాషింగ్టన్‌లకు గూడా వెళ్ళగలరు.

ఎ. ఎన్. ఎస్

గురువారంసాయింత్రంగాక శుక్రవారం ఉదయం ఢిల్లీకి చౌ ఎన్‌లై రాక

ఫ్రెంచి ప్రధానితో చర్చల దృష్ట్యా ఒకరోజు వాయిదా

న్యూఢిల్లీ, జూన్ 23

చైనా ప్రధాని చౌ ఎన్ లై ఇంతకుముందు ప్రకటించబడినట్లు గురువారం సాయింత్రం గాక శుక్రవారం ఉదయం న్యూఢిల్లీ వస్తున్నాడని నేటి సాయింత్రం యిక్కడ అధికారి రీత్యా ప్రకటించబడింది.

చైనా ప్రధాని నేడు జెనీవాలో ఫ్రెంచిప్రధాని మెండెస్ ఫ్రాన్స్‌తో కలుసుకొంటున్నందున ఢిల్లీకి ఆయన వచ్చే కార్యక్రమం కొంత మార్చవలసి వచ్చింది.

చైనా ప్రధాని చౌ ఎన్ లైతో తన చర్చలను ప్రధాని నెహ్రూ బర్మా, ఇండోనీషియా, సింహళ దేశాలకు తెలియజేస్తూ ఉంటారని యిక్కడ ప్రకటించబడింది.

భారత - చైనా ప్రధానుల చర్చలకు ఎజండా నిర్ణయించబడకున్నప్పటికీ వారు ప్రస్తుత ప్రపంచ సమస్యలు ముఖ్యంగా అగ్నేయాసియా సమస్యల్ని చర్చిస్తారని తెలుస్తున్నది. అగ్నేయాసియాలోని ఈ మూడు ముఖ్య దేశాలకు చర్చల సారాంశం తెలియజేయబడుతుందనే విషయం చాల ముఖ్యమైనది. నెహ్రూ - చౌ ఎన్ లై చర్చలు ముఖ్యంగా ఈప్రాంతాన్ని యుద్ధంనుండి స్వేచ్ఛగా ఉంచడానికి ఉద్దేశించబడి ఉంటాయి.

చౌ ఎన్ లై ఢిల్లీ వస్తున్నట్లు శ్రీ నెహ్రూ ఈ మూడు దేశాలకు తెలియ జేసియున్నారు.

ఆయనను తీసుకొని రావడానికి పంపించిన ప్రత్యేక విమానం జెనీవా చేరింది. చైనా ప్రధానితో ఇరువురు సలహాదారులు ముగ్గురు కార్యదర్శులు తదితర బృందం ఉంటుంది.

చైనాప్రధానిని జెనీవా నుండి తీసుకొని వచ్చే ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ ప్రత్యేక విమానం ఆయనను ఢిల్లీనుండి తిన్నగా వెకింగ్ తీసుకొని పోతుంది.

ఢిల్లీలో చౌ ఎన్ లై కార్యక్రమం యింకా రూపొందించబడలేదు. కార్యక్రమాన్ని రూపొందించడంలో యిక్కడి చైనా రాయబారి ద్వారా భారతప్రభుత్వం చైనా ప్రధానితో సంప్రదిస్తూ ఉంది. ఈ కార్యక్రమం రూపొందించడంలో చైనా నాయకుడు సాధ్యమైనంత వరకు తీరికసమయంలో చర్చలకుగాను స్వేచ్ఛగా ఉండేటట్లు ప్రయత్నించ బడుతుందని తెలుస్తున్నది.

చైనా ప్రతినిధివర్గ ప్రకటన

జెనీవా, జూన్ 23: భారతప్రధాని శ్రీ నెహ్రూ ఆహ్వానంపై చైనాప్రధాని చౌ ఎన్ లై ప్రత్యేకవిమానంలో న్యూఢిల్లీ బయలుదేరివెళ్ళి అక్కడ మూడు రోజులుఉంటారని చైనా కమ్యూనిస్టు ప్రతినిధివర్గం నేడు అధికార రీత్యా ప్రకటించింది.

15గురు గల ప్రతినిధివర్గం చౌఎన్ లైతోబాటు భారతదేశం వస్తుందని కూడ ఈ ప్రకటన పేర్కొన్నది. అందులో సలహాదారులు చియోకువాన్ హు, వాంగ్‌చోజులు, కార్యదర్శులు చాంగ్ కెన్ చిన్ పుషోచాంగ్ మావిహోలు మరి 10 మంది ఉంటారు. ప్రత్యేక విమానంలో వీరు న్యూఢిల్లీ వెడుతున్నారు.

వీరు తర్వాత మరికొన్ని ముఖ్యగ్రామాలను దర్శించారు. వీరివెంట కొంత మంది లెజిస్లేటర్, కాంగ్రెసు ప్రముఖులుకూడా పూర్తి పర్యటనలో పాల్గొన్నారు. ఎ. ఎన్. ఎస్

కేన్సర్ ఆసుపత్రికి ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం

విరాళాలకై మెహిదీ నవాజ్ జంగ్ విజ్ఞప్తి

హైద్రాబాద్, జూన్ 23

ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ 1955 జనవరి 25 వ తేదీన హైద్రాబాద్ తొలి కాన్సర్ ఆసుపత్రి మరియు రేడియం ఇన్‌స్టిట్యూట్‌కు ప్రారంభోత్సవం చేస్తారు. ఈ విషయాన్ని నేడు పత్రికా విలేఖరులకు వెల్లడించిన ఆరోగ్యమంత్రి నవాబ్ మెహిదీనవాజ్ జంగ్ మాంచెస్టర్‌లోని అలాంటి ఆసుపత్రి మోడల్‌లోఉండే ఆ భవనం రు. 6లక్షల ఖర్చు చేస్తుంది. సామాగ్రి, రేడియంలకు మరో రు. 3 లక్షలు అవసరమౌతవి.

ఈ ప్రయత్నం పూర్తిగా ప్రభుత్వేతరమైనదని మంత్రి అన్నారు. చాల ముఖ్యమైన ప్రజావసరాన్ని తీర్చడంలో యిది గొప్ప ప్రయత్నం, ప్రభుత్వం మాత్రం దపదఫాలుగా అవసరమైన ఖర్చులకుగాను [illegible] ఒకటిన్నర లక్షల రూపాయిలిస్తుంది.

తన రేఫిల్ ద్వారా భారత సమాజ సేవాసంఘం రు. 7 లక్షలు సేకరించగలదని, ప్రజలనుండి మరో లక్ష రూపాయలు విరాళాలుగా వస్తుందని ఆశించ బడుతున్నది.

నిర్మాణం ప్రారంభమైన ఈ ఆసుపత్రి సుమారు.100 రోగులకు ఏర్పాటు కల్పిస్తుంది.

దీనికై యింటింట విరాళాలు సేకరించడానికిగాను వచ్చే ఆగస్టులో 'కేన్సర్ వారం' నిర్వహించడానికి' తాము నిర్ణయించినదని నవాబ్ మెహిదీనవాజ్‌జంగ్ అన్నారు. పరికాలు అమ్మడానికి నిర్ణయించబడిందన్నారు. తన రు. 25 కోట్ల ప్రజా ట్రస్టునిధినుండి గ్రాంటు యిప్పించవలసిందిగా నిజాంనవాబు కోరబడినాడును 'ఈ కేన్సర్ వ్యాధికి ఎక్కువగా ధనులే గురిఅవుతారు' అని పేర్కొని ఈ అవసర సంస్థకు విరాళాలతోముందుకు రావలసిందిగా మంత్రి ధనికులకువిజ్ఞప్తి చేశారు.

ఇంతవరకు రు. 4 లక్షలు సేకరించబడినవి. సాధ్యమైనంతవరకు రోగులకు ఉచితంగా చికిత్స చేయబడుతుంది.

శ్రీ బల్వంత్‌సింగ్, వినోద్ యం. రావుగారల కృషిని మంత్రి ఈ సందర్భంలో ప్రశంసించారు.

శ్యామ్‌ప్రసాద్‌కు జోహార్లు

ఛటర్జీచే ముఖర్జీ సేవా ప్రశంస

ఇందోర్, జూన్ 23

అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షులు ఎన్. సి. ఛటర్జీ కీర్తిశేషులు శ్యామ్‌ప్రసాదు ముఖర్జీ వర్ధంతి సందర్భమున ఏర్పాటుచేయబడిన సమావేశములో మాటాడుచు వీరుచేసిన త్యాగం వల్ల దేశ గౌరవం ఇనుమడించినదని అన్నారు.

శ్యామ్‌ప్రసాద్ దేశానికిచేసిన సేవల ఉగ్గడిస్తూ వారు అకలంక దేశభక్తులని ప్రస్తుతకాలపు గొప్ప నాయకులలో వారుఒకరని శ్రీఛటర్జీ పేర్కొన్నారు. కాశ్మీర్‌సమస్యపై డాక్టర్ ముఖర్జీ మరియు అతని అనుయాయులు దేశానికి సరియగు మార్గదర్శకత్వాన్ని ఇచ్చారు. వారిని దేశం కొంత తప్పు అర్థం చేసుకొనడంగూడా జరిగినది.

పత్రికా రచయితల బాధ్యతలు

'స్పెక్టేటర్' ప్రారంభోత్సవంలో శ్రీమతి మేల్కోటే ఉద్బోధ

హైద్రాబాద్, జూన్ 23

పబ్లిక్ వర్క్సుమంత్రి సతీమణి శ్రీమతి విమలాదేవి మేల్కోటే నేటి సాయింత్రం 'స్పెక్టేటర్' అనే ఆంగ్ల వారపత్రికకు ప్రారంభోత్సవంచేస్తూ పత్రికారచన చాల తేలికైనదికాదని దానికి చాల పట్టుదల, కృషిఅవసరమని అన్నారు.

న్యూవసంత్ విహార్ హోటల్‌లో జరిగిన ఈ ఉత్సవానికి హోం మంత్రి బిందూ, ఆర్థికమంత్రి వినాయకరావు విద్యాలంకార్, పబ్లిక్ వర్క్సుమంత్రి డా॥ మేల్కోటే, పి-సి-సి ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లప్పకాలారు, ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశ్‌పాండే అనేకమంది జర్నలిస్టులు, పురప్రముఖులు హాజరైనారు.

శ్రీమతి మేల్కోటే తన ప్రారంభోత్సవంలో పత్రికా రచయిత తన ఆలోచనలలో ఎదురయ్యే సాధక బాధకాలను లెక్కచేయక ధైర్యంతో పురోగమించాలని అన్నారు. ప్రజలయిబ్బందుల్ని తొలగించడంలో జర్నలిజం ఉత్తమ సాధనం, విమర్శను ఎదుర్కోలేని ప్రభుత్వం తన నాశనానికే సిద్ధపడుతున్నదనన్నమాట. ప్రజలకునచ్చనైన వార్తలు అందించడంలో జర్నలిస్టుపై చాల పెద్ద బాధ్యతఉంది. పత్రికారచన స్వాతంత్ర్యం అంటే ఏదిబడితే అది వ్రాసివేయడం కాదు. ఉత్తమ జర్నలిజం ఆశయాలతో పత్రికలు పురోగమించాలి.

ఇంతకుముందు ఈ పత్రికా సంపాదకులలో ఒకడైన శ్రీ ఎ. జె. డీక్రిత్ తమ పత్రికకు ఏ రాజకీయ పార్టీతో సంబంధంలేదన్నాడు. మరో సంపాదకుడైన శ్రీ వి. హెచ్. దేశాయ్ వందన సమర్పణం చేశాడు.

శ్రీమతి మేల్కోటే ఈ పత్రికకు రు. 100 విరాళమిచ్చారు.

విమాన ప్రమాదంలో ఆరుగురి మరణం

కలకత్తావద్ద సంఘటన

న్యూఢిల్లీ, జూన్ 23

కలకత్తాకు 22 మైళ్ళ దూరంలో గల బారక్‌పూర్ వద్ద ఒక ఐ-ఎ-ఎఫ్ విమానం కూలిపోగా ఆరుగురు ఐ-ఎ-ఎఫ్ ఉద్యోగులు చనిపోయారు. చనిపోయినవారిలో ఛీఫ్-ఎస్ గిల్ కూడ ఉన్నారు.

ఈ విమానం పరీక్షగా ఎగురుతూ నిప్పుఅంటుకొని చంద్రాపూర్ గ్రామంలో పడిపోయింది.

భారత ప్రభుత్వ రక్షణశాఖ చనిపోయిన వారిపేర్లతో ఒక పత్రికా ప్రకటనను జారీచేసింది.

ఎగ్జిబిషన్ కమిటీ సభ్యుల ఎన్నికలు

హయిదరాబాద్, జూన్ 23

ఇక్కడ "ఎగ్జిబిషన్ ఎకనామిక్ కమిటీ" యొక్క జనరల్ బాడీ సభ 29 జూన్‌న సాయంత్రం 5 గంటలకు జరుగగలదు. ఎగ్జిబిషన్ కమిటీకార్యాలయంలో ఈసభజరుగగలదు. ఇక్కడ కార్యాలయ నిర్వాహకులకు, ఎగ్జిక్యూటివ్ సభ్యుల నెన్నుకొంటారు, 25 జూన్ 54 సాయంత్రం 7గంటలలోగా నామినేషన్‌లు పంపబడాలి.

(ఎ.ఎ ఎన్. ఎస్.)

చైనా-ఫ్రెంచి ప్రధానుల చర్చలు

ఇండోచైనా సమస్యపై

జెనీవా, జూన్ 23

చైనాప్రధాని, విదేశాంగ మంత్రి అయిన చౌఎన్‌లై ఫ్రెంచి ప్రధాని విదేశాంగమంత్రి అయిన పీర్రీ మెండెస్ ఫ్రాన్సును కలవడానికిగాను రైలులో జెనీవా బయలుదేరి వెళ్ళాడు. ఈయన వెంట 15 గురుగల ప్రతినిధి వర్గం ఉంది.

స్టేషన్‌కు వెళ్ళేముందు చౌఎన్‌లై సోవియట్ ప్రతినిధివర్గ ప్రధాన కార్యాలయంలో సోవియట్ విదేశాంగశాఖ ఉపమంత్రి వస్సిలికుంజనెట్‌సోవ్‌తో చర్చలు జరిపారు. ఈ ఉపమంత్రి మాలటోవ్ స్థానంలో రష్యా ప్రతినిధివర్గం తరపున పనిచేయడానికి నేడే మాస్కోనుండి వచ్చాడు.

జెనీవా వెళ్ళిన తరువాత చౌఎన్‌లై తిన్నగా చైనా రాయబారి కార్యాలయానికివెళ్ళి తరువాత ప్రధాని మెండెస్‌తో సమావేశానికై ఫ్రెంచి రాయబార కార్యాలయానికి వెడుతారు.

ఒక ఫ్రెంచి ప్రధాని చైనా కమ్యూనిస్టు ప్రభుత్వాధినేతను కలవడంయిదే తొలి పర్యాయం. జెనీవా చర్చలు, ఇండోచైనా సమస్యపై వీరు చర్చిస్తారు.

కళలపైచార్లెస్ ఫెబ్రి వివరణ

హయిద్రాబాద్, జూన్ 22

ప్రఖ్యాత కళోపన్యాసకుడగు చార్లెస్ ఫెబ్రి నిన్నసాయంత్రం జరిగిన ఒకసభలో ఉపన్యసించాడు. ఈ సభ పబ్లిక్ గార్డెన్‌లోని అజంతా పెవిలియన్‌వద్ద జరిగింది. "భారతదేశపు రాతనకళ" అను విషయమై వీరు ఉపన్యసించారు. ఎల్. ఎన్. గుప్తా (హైద్రాబాద్ ఆర్టుసొసైటీఅధ్యక్షులు) ఆధ్వర్యంతో ఈఉపన్యాసం ఏర్పాటు చేయబడింది. శ్రీగుప్తా అధ్యక్షోపన్యాసాన్నిచ్చారు.

స్లైడ్‌లద్వారాకాన్నికళాచిత్రాలను చూపారు. గ్రీక్-రోమ్,పర్షియా కళలు భారతదేశాన్ని కళలలో సరిపోల్చుకున్నది. కాని గుప్తులనాటి కళలు వీటన్నిటిని అతిక్రమించినై అని అన్నారు.

ఉపన్యాసాన్ని ముగిస్తూ కళకు, వస్తుప్రధానతకంటే, దాని నిర్మాణమే ముఖ్యమని వీరన్నారు.

ఎ. ఎన్. ఎస్.

విమాన తపాల నిలుపుదల

హయిద్రాబాదు, జూన్22

వాతావరణం అనుకూలంగా లేనందువల్ల విమానయాన రాత్రి తపాలు ఈరోజు ఉదయం|బేగంపేటకుమరల్చబడింది.

మధ్యప్రదేశు. బొంబాయి, ప్రాంతాలలో అధికవరాలున్నవని తెలియవస్తుంది. ఎ.ఎ.ఎన్.ఎస్.

కార్యాలయం మార్పు

హయిదరాబాద్, జూన్ 23

ఎర్రమంజిల్, సెంట్రల్ రికార్డు ఆఫీసు హయిదరాబాదు- 4లో నున్న 'హిస్టరీ ఆఫ్ ఫ్రీడం మూవ్‌మెంట్' కన్వీనర్ కార్యాలయం, పబ్లిక్ యాక్సెస్ డైరెక్టరీ కార్యాలయం హైదరాబాదు 1కి మార్చబడినది.

[ఎ. ఎన్: ఎస్]

లండన్‌కు మాలెంకోవ్ ఆహ్వానం

అట్లీ అభ్యర్థన

లండన్, జూన్ 23

సోవియట్ ప్రధానమంత్రి మాలేంకోవ్‌ను లండన్‌కు ఆహ్వానించాలని ప్రతిపక్ష నాయకుడు క్లెమెంట్ అట్లీ నేడు కోరాడు.

శ్రీ విరూపాక్షప్ప రాయచూరు పర్యటన

రాయచూరు, జూన్ 23

"ఇంతకుపూర్వము ఊహించనంతగా మనము మనయొక్క ఉత్పత్తులను యొక్కువచేయడము అత్యవసరం, మనయొక్క కొనుగోలు శక్తికూడ అధికంకావాలి" ఈ ముఖ్యోద్దేశాలతో శ్రీ విరూపాక్షప్ప [వ్యాపార, పారిశ్రామిక ఉపమంత్రి] రాయచూరు జిల్లాలోని వివిధ గ్రామాలలో ప్రజల నుద్దేశించి సంగించారు. వీరు రాయచూరు పర్యటన 7 రోజులపాటు 9-15 నుండి నేడీవరకు జరిగింది.

9తేది హయిద్రాబాదునుండి వెళ్ళి ఉదయం యీయన మఖతల్‌ను దర్శించారు. అక్కడి కాంగ్రెసువారు వీరికి సర్ చార్జీల రద్దును గురించి వినతిపత్రము సమర్పించారు. ఆ రోజు వీరు రాయచూరు చేరుకొని, సేల్సుటాక్స్, కస్టమ్సు, ఇండస్ట్రీస్ సూపరింటెండెంటు కార్యాలయాలనుతనిఖీచేశారు.తర్వాత ఆర్కుంగి గ్రామాన్ని చూచారు. అక్కడఒక పాఠశాల ప్రారంభోత్సవం చేసి, ప్రజలు యొక్కువగా విద్యయందు శ్రద్ధచూపాలని కోరారు. 10 తేది ఈయన దేవదుర్గులోని చేనేత పారిశ్రామికుల సొసైటీని చూశారు. పరిశ్రమలో క్రొత్త పంథాలు త్రొక్కాలని, మార్కెట్టులో ఆధిక్యమును పొందడానికి ఎక్కువకృషి సల్పాలనియు, చేనేత వారి నుద్బోధించారు. హుట్టి బంగారు గనులు దర్శించారు, తరువాత గురుగుంట గ్రామాన్ని దర్శించారు. తరువాత యీయన, లింగ్‌సూర్, ముడ్‌గల్, కుష్గి, హనుమసాగర్, కొప్పల్ మొదలయిన గ్రామాలు దర్శించారు. చేతిపరిశ్రమలవారు ప్రభుత్వము రేర్పాటు చేసిన ఇండస్ట్రియల్ ట్రస్టు ఫండ్‌నుండి అప్పులు పొందగలరనిన్ని దీనికై లక్ష రూపాయలు కేటాయించ బడిందనీ వీరన్నారు. పంచవర్ష ప్రణాళికకు ప్రజ యితోధికంగా సాయపడాలనియు, దాన్ని బలపత్తరంగానూ, విజయవంతంగాను చేయుటకు పాటుబడాలనియు కూడ వీరు కోరారు.

తర్వాత వీరు గంగావతి గ్రామాన్ని, చూచి అక్కడి కమ్యూనిటీ ప్రాజెక్టు అభివృద్ధుల్ని శ్రద్ధతో పరికించారు. తరువాత తుంగభద్ర ప్రాజెక్టును దర్శించారు. ఇక్కడ యేర్పాటైన సభలో మాట్లాడుతూ వీరు ప్రాజెక్టులు భారతదేశానికి అవసరమయినవే కాని చేతి పరిశ్రమలు యింకా అభివృద్ధికి రావడానికి ప్రయత్నించాలి. అప్పుడే రైతులు పూర్తిగా అభివృద్ధిలోకి రాగలుగుతారని వీరన్నారు. కాటేజ్ అండ్ ఇండస్ట్రీస్, వారిచే చేతి పరిశ్రమలలో తర్ఫీదు లివ్వబడుతున్న అవకాశాల్ని వినియోగించుకోవాలి,చేతిప్రజలు పరిశ్రమాభివృద్ధులవైయితోధికంగా కృషిసల్పాలని కూడా వీరు ఉద్బోధించారు.

పౌరసంబంధ శాఖగదిలో అగ్నిప్రమాదం

భువనేశ్వర్, జూన్ 23

నిన్న సాయింత్రం పౌరసంబంధ శాఖ తాలూకు ఒక గదిలో నిప్పుఅంటుకొని పాత ఫీల్సుల తాలూకు 130 రీల్సు కాలిపోయినవి. అగ్నిమాపక దళం వెంటనే వచ్చినప్పటికి ఆర్పివేసింది.

ఈ శాఖ కార్యదర్శి శ్రీ నింతామణి మిశ్రా పౌరసంబంధ శాఖాధికారి శ్రీ ఎస్. సి. ఘోష్ కూడ పర్యటనలో నున్నారు.

3. సంవత్సరాల క్రితం యిదే శాఖలో అగ్ని ప్రమాదం జరిగి కొంత ఆస్తికి నష్టం జరిగిందికూడ.

శ్రీమతి అమృతకౌర్

బొంబాయి, జూన్ 23

కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ బిరోపా, అమెరికాలలో రెండు మాసాల పర్యటనం అనంతం ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్‌విమానంలో నేడు లండన్‌నుండి యిక్కడికి వచ్చారు. ఆమె విదేశాలలో ఉండగా మే ప్రారంభంలో ఆ స్లాలో జరిగిన అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థకార్యవర్గ సమావేశానికి హాజరైనారు.

నేటిరాత్రి విమానంలో బయలుదేరి ఆమె ఢిల్లీ వెడుతున్నారు.

పిడుగు పాటుకు ముగ్గురిమరణం

చంద్రనగర్, జూన్ 23

ఇక్కడ ఒక కాంతిశీక కాలనీలో నివశించే ముగ్గురు పిడుగు పాటుకు మరణించారు.

ఆ యింటిలోని యితరులు చాల వరకు గాయపడ్డారు.

రైళ్లలో రిజర్వేషన్

రైల్వేబోర్డు నిర్ణయాలు

న్యూఢిల్లీ, జూన్ 23

రైళ్ళలో రిజర్వేషన్ విషయములో ప్రయాణీకుల ఇబ్బందులనుతొలగించడానికి రైల్వేబోర్డు యీ క్రింది నిర్ణయాలుచేసింది.

(ఎ) ప్రయాణీకులు టిక్కెట్లనుగాని, లేక ప్యాసులుగాని చూపించకపోతే రిజర్వేషన్ చేయబడదు. అంటే సీట్లు రిజర్వుచేయాలని టెలిఫోన్ ద్వారా చెపితే రిజర్వుచేయబడవు. ప్రయాణీకులు తమ టికెట్లనుగాని, ప్యాసులుగాని పంపితేనే రిజర్వేషన్ చేయబడుతుంది.

రిజర్వేషన్ ఆఫీసువారిని ఎవరైనా రిజర్వేషన్ ఖాళీలున్నవా అనిప్రశ్నించారనుకోండి ఉన్నాయని వారు టెలిఫోన్ ద్వారా జవాబు చెప్పారనుకోండి. అంతమాత్రముచేత రిజర్వేషన్ ఖాయమని అర్థంకాదు. యీలోగా మరొక ప్రయాణీకుడు టిక్కెట్లు లేక ప్యాసులతోనహా రిజర్వేషన్ ఆఫీసుకు వెళ్ళి అడిగినపక్షంలో ఆయనకురిజర్వు చేయబడుతుంది. టెలిఫోన్‌లో నమాధానం యిచ్చినంతమాత్రాన ప్రయాణీకులకు ఎట్టిహక్కూ ఏర్పడదు.

(బి) అన్ని రిజర్వేషన్ ఆఫీసులలోను రైలు బయలుదేరడానికి 24 గంటల ముందర లేక బయలుదేరేముందు ఆ ఆఫీసులు యెన్ని గంటలకు తెరువబడేదీ నోటీసుబోర్డుమీద వ్రాయబడుతుంది. ఆ పైలు లో రిజర్వేషనుకు ఇంకాఎన్నిఖాళీలున్నది ఆబోర్డుమీద వ్రాయబడుతుంది

సిలోన్ పౌరస్వత్వం

సిలోన్ ప్రధానికిభారతప్రభుత్వ అభిప్రాయ వివరణ

కొలంబో; జూన్ 23

సిలోన్‌లోని రిజిస్టర్ పౌరులకు భారత జాతీయులకు పార్లమెంటరీ ప్రాతినిధ్యం ఇచ్చే నిమిత్తమై రాజ్యాంగములో చేయఉద్దేశిస్తున్న మార్పులకూర్చి భారతప్రభుత్వఅభిప్రాయాలు సిలోన్ ప్రధాని జాన్ కొటెలావాలాకు తెలుపబడినవి. భారతప్రభుత్వం ప్రత్యేక ఓటర్ల రిజిస్టర్ అమలుకు పదిసంవత్సరాలవరకు మాత్రమే పరిమితంచేయవలసినదిగా సిలోన్ ప్రభుత్వాన్ని కోరినది. పుట్టుకవలన సిలోన్ పౌరులయిన వారిని ప్రత్యేకఓటర్లరిజిస్టరుననుసరించి యెన్నికలకు నిలుచుటకు అనుమతించాలని పుట్టుకవలనకాని లేక రిజిస్ట్రేషన్‌వలనకాని సిలోన్ పౌరులైనప్పుడు వారికి తమ ప్రతినిధిని యెన్నుకొనే హక్కు ఉండటం అవసరమైఉన్నదని భారతప్రభుత్వం పేర్కొన్నది. రిజిస్టర్ పౌరులకై నాల్గుకుబదులుగా ఆరు స్థానాలను కేటాయించవలెనని కోరడం జరిగింది.

ఇంకా యెన్ని నియోజకవర్గాలు ఉంటే అన్నిస్థానాలు సిలోన్ పార్లమెంటుకు ఉండాలని బహుజన్యనియోజకవర్గాలు ఉండకూడదని కోరబడినది రిజిస్టర్ పౌరులకు సెనెటర్లుగా ఎన్నుకొనబడే హక్కు ఉండాలని కూడా తెలుపబడినది. (యు.పి.ఐ)

కాశ్మీర్ రాష్ట్రం

ఎన్.సి. ఛటర్జీ అభిప్రాయం

ఇందోర్, జూన్ 23

కాశ్మీర్‌లోను మరియు భారత దేశపు వివిధభాగాలలోను శిక్షలు అనుభవించిన వేలమంది స్త్రీ పురుషుల త్యాగాలవల్ల ముఖ్యంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మార్పణంవలన కాశ్మీర్ భారతదేశానికి దక్కినది. లేని పోని అది యూనైటెడ్‌స్టేట్సుకు చెందడమో లేక పాకిస్తానుకుచెందడమో ఏనాడో జరిగిఉండేది అని అఖిలభారతహిందూ మహాసభ అధ్యక్షులు ఎన్.సి. ఛటర్జీ నిన్నసాయంత్రము ఇక్కడ అభిప్రాయ పడినారు (యు.పి.ఐ)

ఫ్రాన్స్-చైనాప్రధానుల సమావేశం

పారిస్, జూన్ 22

ఫ్రాన్స్ ప్రధాని మెండెస్, చైనా ప్రధాని చౌఎన్‌లైల సమావేశం జరిగే అవకాశాలను గ్రహించి నిపుణులు పరిశీలిస్తున్నారు.

ఈ ఉభయప్రధానులమధ్య సమావేశంనుండి గ్రహించి విదేశాంగ మంత్రాంగం వివరాలు తెలియజేయకున్నా ఈ సమావేశం జరుగుతుందని నమ్మకంగా తెలుస్తున్నది.

ఈ సమావేశస్థలం యింకా రహస్యముగాఉంది. కాని ఆ సమావేశము పారిస్‌లోగానిజనీవాలోగాని జరుగవచ్చు.

గోలకొండపత్రిక

జయ సం॥ జ్యేష్ఠ॥ బ॥ ౨ గురువారం

గ్వాటిమాలా 'అంతర్యుద్ధం'

ఉత్తర అమెరికాలో దక్షిణాదినగల చిన్న రాజ్యములలో ఒకటగు గ్వాటిమాలా నేడు అంతర్జాతీయ రాజకీయపు తెరపైకి ఎక్కినది. ఇక్కడ కొనసాగుతున్న అంతర్యుద్ధం యునైటెడ్‌స్టేట్సు డాలర్ ఇంపీరియలిజమునకు ప్రత్యక్ష నిదర్శనముగా పేర్కొనవచ్చును. గ్వాటిమాలాయందు అధికారములోగల వామపక్ష ప్రభుత్వము ఈ మధ్యన కొన్ని భూసంస్కరణల ప్రవేశపెట్టగా అక్కడగల యునైటెడ్‌స్టేట్సు పెట్టుబడిదారులకు పచ్చి వెలగకాయ మింగినంత పనైనది. యునైటెడ్ ఫ్రూట్ కంపెనీ అను వీరి సంస్థయొక్క నాల్గువవంతు ఆస్తి ఈ భూసంస్కరణల క్రిందికి వచ్చినది. దానితో వీరు ఆ దేశపు సుప్రీంకోర్టుకు అర్జీలు పెట్టుకొన్నారు, అవి త్రోసివేయబడినవి. యునైటెడ్‌స్టేట్సు విదేశాంగశాఖ ద్వారా తీవ్ర ఆక్షేపణలు తెలిపించినారు; కాని లాభం కలుగలేదు.

ఏ దేశపు ప్రభుత్వమునకయినా స్వతంత్రముగా వ్యవహరించుటకు, భూసంస్కరణల ప్రవేశపెట్టుటకు హక్కుకలదు. భారతప్రభుత్వము భూసంస్కరణల అమలు జరుపుతున్నది. బర్మా ప్రభుత్వపు భూసంస్కరణలవల్ల భారతీయులకు నష్టము కలిగినది. ఇరాన్‌లో నూనె పరిశ్రమను ప్రభుత్వం జాతీయం చేసినది. ఇట్టి ఉదంతముల ఎన్నిటినో పేర్కొనవచ్చును. ఇరాన్‌లోని అమెరికావ్యతిరేకప్రభుత్వమగు ముసాదిక్ ప్రభుత్వమును కూలద్రోయుటలో అమెరికా మరియు బ్రిటిష్ వారి హస్తము కలదు. అదే విధముగా తూర్పుపాకిస్థాన్‌లోని హక్ మంత్రివర్గ బర్తరఫ్‌కు ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా యునైటెడ్‌స్టేట్సు మద్దతుకలదు. ఇటులనే గ్వాటిమాలాలోని తమ ప్రయోజనాలు దెబ్బతినకుండా చూచుకొనుటకు సామ్రాజ్యవాదులు ఎత్తు వేసినారు.

యునైటెడ్‌స్టేట్సు గ్వాటిమాలా పొరుగు రాజ్యములగు హోండూరాస్, నికరాగ్వాల చేరతీసినది. గ్వాటిమాలా ప్రభుత్వం కమ్యూనిస్టు ప్రభుత్వమని, అది కమ్యూనిస్టు రాజ్యమని ప్రచారంచేసి ఈ పొరుగు రాజ్యములకు ఆయుధ సామగ్రిని పుష్కలంగా సరఫరా చేసినది. ఈ రాజ్యములలో గ్వాటిమాలానుండి పరారయివచ్చిన రాజకీయ నేరస్తులకు అమెరికా సానుభూతిపరులకు ప్రోత్సాహ మివ్వబడినది. ఈ కమ్యూనిస్టు వ్యతిరేకులంతా కల్నల్ కాస్టిలో నాయకత్వంక్రింద గ్వాటిమాలా విమోచనకై అమెరికా ఇచ్చిన ఆయుధాలతో యుద్ధాన్ని సాగిస్తున్నారు. కొన్ని పట్టణాలను కొంత భూభాగాన్ని వీరు ఆక్రమించుకొన్నారు. వీరి విమానాల యు. ఎస్. వైమానికులు నడుపుతున్నారని చెప్పబడుతున్నది.

ప్రస్తుత ప్రపంచంలో స్వతంత్రంగామనదలచిన చిన్న రాజ్యాల అస్తిత్వం ప్రమాదంలో ఉన్నది. యు. ఎస్. ప్రాబల్యంగల భద్రతాసంఘానికి ఫిర్యాదు చేసుకొనబడినా అది ఏ పక్షానికి సమితి సభ్యత్వరాజ్యాలు సహాయమివ్వగూడదని చేసిన తీర్మానం గ్వాటిమాలాకు ఏమాత్రం న్యాయాన్ని కలిగించుటలేదు. పొరుగురాజ్యాలగు హోండూరాస్, నికరాగ్వాలు విప్లవకారులకు ఆశ్రయమిచ్చి స్నేహ విరుద్ధచర్యకు పాల్పడినవి. వారికి కావలసిన సహాయం ఈవరకే లభించగా ఇంకా దాని అవసరమేమున్నది.

ఇరాన్, తూర్పు పాకిస్థాన్, గ్వాటిమాలా ఉదంతములవల్ల ప్రజాస్వామ్య అభివృద్ధినికోరే భారతదేశములాంటి రాజ్యములు యు. ఎస్. కాంక్షితాలను గుర్తించవలసి ఉన్నది. ఇట్టి సంఘటనలు అమెరికానుండి ఆర్థిక, తదితర సహాయాన్ని పొందే రాజ్యాలకు కనువిప్పు కావలెను.

ఆర్థిక శాస్త్రంలో శిక్షణ

హైద్రాబాద్ స్టేటులో కొంతకాలం క్రింద స్థాపితమై ఆర్థికరంగంలో విశేషమైనకృషి సల్పుచున్న సంస్థ "ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇకనామిక్స్" జాతీయ ప్రణాళికలు అమలులోనికి వస్తున్న యీ కాలంలో నిట్టి సంస్థలకు అమితమైన ప్రాముఖ్యత యున్నది. ప్రజా సామాన్యంయొక్క జీవిత ప్రమాణాలను అభివృద్ధి చేయుటలో ఆర్థిక పరిశోధనలు అత్యవసరము. హైద్రాబాద్ స్టేటులో యీ అవసరాన్ని కొంతవరకైనా పూర్తిచేయుచున్న సంస్థ "ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇకనామిక్స్" అని చెప్పవచ్చును. వివిధ రంగాలలో పరిశోధనలతోపాటు యీ సంస్థ ఆర్థికశాస్త్రపు వివిధ అంశాలలో నిపుణులను సిద్ధంచేసే అభిప్రాయంతో పోస్టు గ్రాడ్యుయేటు డిప్లమా తరగతులను నడుపుచున్నది.

గత సంవత్సరం స్టాటిస్టిక్స్ మరియు సహకార పద్ధతులలో తరగతులు ప్రారంభించబడి యుండెను. వీనికి తోడుగా యీసంవత్సరమునుండి వ్యవసాయ ఇకనామిక్స్ మరియు పారిశ్రామిక సంబంధాలలో తరగతులు ప్రారంభమైనవి. ఈ డిప్లమాలను ఉస్మానియా విశ్వవిద్యాలయముచే గుర్తింపచేసినచో వాని విలువ అధికం కాగలదు. దేశంయొక్క ఆర్థికాభివృద్ధికి విశేషంగా తోడ్పడగల యీ విషయాలను బోధించే సంస్థ విశ్వవిద్యాలయ మన్నవలను బడయగలదని విశ్వసిస్తున్నాము.

నిరాధారమైన విమర్శలు, వ్రాతలు

రచయితల సంఘం అధ్యక్షుల ప్రకటన

హైద్రాబాద్, జూన్ 23

తెలంగాణా రచయితలసంఘ అధ్యక్షులు కాళోజీ నారాయణరావు గారిలా ప్రకటిస్తున్నారు;

ఈ మధ్య ఒకటిరెండు నెలలనుండి కొన్ని స్థానిక వారపత్రికలలో రహస్య నామములతో తెలంగాణా రచయితల సంఘముపై నిరాధారములైన నిందలు మోపుతూ కొన్ని వ్రాతలు ప్రకటించబడుతున్నవి. బాధ్యతా రహితముగా ఈ పత్రికలు రహస్య నామములతో అట్టి వ్రాతలు ప్రకటించుట శోచనీయము. ఈ వ్రాతల వల్ల రచయితల సంఘంపై అపోహలు కలుగు ప్రమాదము కలదు. ఆ వ్రాతలలో ప్రధానముగా చేయబడిన ఆరోపణలివి: ఒకటి తెలంగాణా రచయితల సంఘం ప్రాంతీయ విద్వేషం కలవారిసంస్థ, రెండు ఇందు కవులేగాని వచన రచయితలు లేరు. మూడు ఇది ఆంధ్ర సారస్వత పరిషత్తుకు పోటీగా పనిచేస్తున్న సంస్థ, నాలుగు నికింద్రాబాదులోని కొందరు ప్రముఖులను కొన్ని సంస్థలను ఇది న్యూనతగా చూస్తున్నది.

1. ఈ సంఘమును గూర్చి రహస్య నామాలతో కొందరు వ్రాస్తున్న వ్రాతలు నిరాధారములు. తెలంగాణా రచయితల సంఘం ప్రాంతీయ విద్వేషం గల సంస్థగాను. అట్టి ఆరోపణలు నత్యానికెంతో దూరములనుటకు తెలంగాణా రచయితల సంఘం చరిత్ర, సంప్రదాయాలే ప్రబల సాక్ష్యాలు. ఇది తెలంగాణంలోని రచయితల కొరకై ఏర్పడిన సంస్థ కావున తెలంగాణా రచయితల సంఘం అని నామకరణం చేయబడింది. అంతమాత్రాన తెలంగాణమునకు చెందని వారిని ద్వేషిస్తుందని అనుకోవడం సంకుచిత స్వభావులకు మాత్రమే తగును. ఈ సంఘము ఆంధ్ర దేశములోని అనేక భాషా సంస్థలతో చెలిమికలిగి అక్కడి ప్రముఖ రచయితల అండదండలతో పనిచేస్తున్నది.

2. ఈ సంఘంలో కేవలం కవులున్నారనుట మరియొక నిరాధారమైన ఆరోపణ. ప్రముఖ పండితులు, నవలాకారులు, కథకులు, నాటక కర్తలు, విమర్శకులు అనేకులు ఇందున్నారు. ఇచ్చట నారిపేర్ల జాబితా యిచ్చుట కన్న కార్యవర్గము నొక్కమారు పరిశీలిస్తే చాలును. శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం, శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, శ్రీ వట్టికోట ఆళ్వార్ స్వామి, శ్రీ వేమూరి ఆంజనేయశర్మ, శ్రీ భాగి నారాయణ మూర్తి, శ్రీ డి. రామలింగం, శ్రీ పాములపర్తి సదాశివరావు మున్నగు ప్రముఖ వచన రచయితలు మా సంఘమందున్నారు.

3. ఇది సారస్వత పరిషత్తుకు పోటీ సంస్థ అని నిందించడం ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది. ఆంధ్ర సారస్వతపరిషత్తు అధ్యక్షులు రచయితల సంఘం కార్యవర్గమున సభ్యులుగా నుండుట ఆచారము. మాజీ అధ్యక్షులు శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు చాలా కాలము రచయితలసంఘకార్యవర్గ సభ్యులు. ఈ సంఘ స్థాపకులలో వీరొకరు. ఇదిపోటీ సంస్థ అనడం ఆంధ్రసారస్వత పరిషత్తు తప్ప మరొకసంస్థ వర్ధిల్లరాదనే కొందరి సంకుచితదృష్టికి తార్కాణము.

4. నికిందరాబాదులోని ఏ సాహిత్య పత్రికనుగానీ ఏ సంస్థనుగానీ రచయితల సంఘం ఎన్నడూ న్యూనతగా చూడలేదు. సరికదా అక్కడి సంస్థలతో సాహిత్యకులతో అత్యంత సౌహార్దతను కలిగియున్నది. "రాజశ్రీ సాహిత్య కళాపీఠమునకు రచయితల సంఘమునకు భేదాభిప్రాయములున్నవి' అను అవ్యక్తపు వ్రాతలకు జవాబుగా ఆ సంస్థ వ్యవస్థాపకులు శ్రీ మొగుడుంపురం రాజేశ్వరాచార్యులు గారు జూన్ 17 నాటి గోలకొండ పత్రికలో చేసిన ప్రకటన లోని కొన్ని పంక్తులను ఇక్కడ ఉదాహరిస్తే చాలును. అవి ఇవి. 'కొలది దినములక్రిందట ఒక స్థానిక పత్రికలో 'తెలంగాణా రచయితలు- రాజశ్రీ సాహిత్య కళాపీఠము' అను వ్యాసము చూచి దిగ్భ్రాంతుడనైతిని. తెలంగాణా రచయితల సంఘానికి తత్సంబంధమైన వ్యక్తులకు నాలోగాని కళాపీఠంతోగాని ఏ విధమైన అభిప్రాయ భేదములు కలుగలేదు. ఆ వ్యాసాంశములు రచయితల సంఘమునకు నాకు మనస్పర్థలు కల్గించదమే ప్రధానాశయంగా పెట్టుకొన్నవారి కుతంత్రాలే తప్ప వేరేగాదు."

అనారోగ్యానికి కారణం

హయిద్రాబాదు, జూన్ 23

డా॥ డి. హనుమంతరావుగారిలా వ్రాస్తున్నారు:

"పూర్వకాలం ప్రజలు పుష్టిగాను ఆరోగ్యంగాను ఉండేవారు. గ్రామాలు కూడ సౌభాగ్యంగాను సౌఖ్యంగాను ఉండేవి. ఇప్పుడు దొరికే వస్తువులు తినే తిండ్లు జరిగే జరుగుబాట్లు అప్పుడు లేకపోయినా హాయిగాను తృప్తిగాను జనం బ్రతికేవారు. ప్రతినారికినంఘంలో తనకు విధాయకమైన కృత్యాన్ని స్వయంగా నిర్వహిస్తు కాయకష్టంతో జీవించేవారు. సర్వజాతులవారు ఆరోగ్యనిధులు శౌచకర్మలు సాంఘికాచారాలు సక్రమంగా నెరవేరుస్తూ తమదేహారోగ్యాన్నేగాక దేశారోగ్యాన్ని కూడ కాపాడుతూ ఉండేవారు. విద్యావంతులైనవాళ్ళుకూడా స్వదేశ వైద్యులంటె నమ్మకంతోను స్వదేశాచారాలంటె గౌరవంతోను సర్వం దేశాభ్యున్నతికై వినియోగించేవారు రానురాను పరిస్థితులన్నీ తారుమారైన వనాగరకత అనే పెనుభూతం మనలను బట్టి దేహారోగ్యాని కవసరమైన సదాచారాలన్నీ నశించి ప్రజలయొక్కబలం తేజం, ఆయుస్సు క్షీణించి పట్టణాలు పల్లెలు కూడ అనారోగ్యానికి ఆవరుకు భ్రష్టకు నిలయాలై క్షయలుఅంటువ్యాధులు భయంకరమైన క్రూరవ్యాధులు ప్రజలనుబట్టి పీడించడంచేత నేటి భారత జాతి బలహీనమై పోయింది. నేటి బలహీనాన్ని భారతదేశంనుండి నివారించుటకు ఆరోగ్యంగాను మంచి నడకలు సూత్రాలనుపాటించుట మనదేశ వైద్యం పైనే ఆధారపడి యుండుట అవసరమైయున్నది. నేడు ప్రతినారు రోగం వచ్చిన తరువాతనే వైద్యునిదగ్గరకువెళ్ళి ఔషధం పుచ్చుకుందామనే ఆలోచనతో యథేచ్ఛగా ప్రవర్తించడమే గాని ఆరోగ్యవిధులను అనుసరించి వ్యాధి రాకుండ శరీరం కాపాడుకుందామనే ఆలోచన ప్రజల్లో బొత్తిగా నశిస్తూంది. దానికి తగినట్లు వైద్యులు వైద్య శాలలు ఎక్కువై ఒకరినొకరు మేటుంటే మేటుని పోటీలుపడిప్రజలను కలవర పెట్టుకూ అనవసరంగా పనికిరాని వ్యాధికొకటి ముందొకటి పాడి ఆరోగ్యంగుంటె అనారోగ్యాన్నే ఒక విధంగా ప్రోత్సహిస్తున్నారని చెప్పడం తప్పుగాదు వ్యాధివచ్చిన తర్వాతచికిత్స జరుపడమే ఆయుర్వేద వైద్యధర్మంగా తలపబడుతుంది గాని ఆరోగ్య రక్షణకై వైద్యులు యొక్కువగా పాటుపడడం లేదు. స్వదేశ వైద్య పద్ధతులనుఅనుసరించి వైద్యులు నడువడం ప్రజలునదాచారాలను అలవరచుకోవడం జరుగునంతవరకు భారతజాతికి చాపురించిన బలహీనతను యితరులుయింకోవిధంగా పోగొట్టలేరు ప్రజాసామాన్య దృష్టిలో నాగరికత అందేమరబియ్యారోగాలకు నందు. సారం లేని సన్నవడ్లు, పీటిని మిల్లులో పోసి తెల్లగా పాలిష్‌పెట్టబడిన పేపుడుబియ్యం పిప్పివంటి బియ్యాన్ని ఆప్యాయంగా తింటున్నాము. ఇట్టి సారం చచ్చినదవట తింటే తిన్నా తినకపోయినా ఒక్కటే పిప్పిని తిని సారాన్ని వదలి వేస్తున్నాము. ఇందువల్ల శరీరబలం తగ్గి నీరసం ఏర్పడి ఉడుకెక్కు వైరోగాలకునిలయమై పలుకష్టాలకు పాల్పడుచున్నాము. రోజుతినే పదార్థాలు నిస్సారమైనవైతే మనకు బలం శక్తి దార్ఢ్యాలు రావాలంటే ఎక్కడినుండి వస్తాయి. తినే అన్నపానాదులు రసంనుండిరక్తమగును రక్తంనుండి మాంసం మాంసంనుండి మేదస్సు మేదస్సునుండి అస్థి అస్థినుండి మజ్జ మజ్జనుండి మూలుగు మూలుగునుండి శుక్రంఅగును. ఇవేసప్తధాతువులు. సేవించేఆహారంలో బలం లేకపోతే సప్తధాతువులకు శక్తి తగ్గుతుంది ముఖ్యంగా శరీరబలం తగ్గగానే జీర్ణశక్తి తగ్గుతుంది నీరసించి లేవలేని స్థితి ఏర్పడి క్రమేణా జ్వరం ప్రారంభించి మరణము సంభవిస్తుంది. కాబట్టి బలకరమైన ఆహారాన్నే తృప్తిగాతిని జీర్ణించుకోవాలి. జీర్ణశక్తి లేనియెడల జీర్ణశక్తి అభివృద్ధి గావించే మార్గాలు చేయాలి. భారతదేశ శీతోష్ణ పరిస్థితులు ప్రజల ప్రకృతులు ఆహారాలు ఆచారాలు వీటి ననుసరించి విధింపబడ్డ ఆయుస్సాధన విధులన్నీ అనాగరక పద్ధతులుగా నవనాగరకులవృష్టిలో పరిహాస పాత్రాలవుతున్న సంగతిపాఠ్యాంశంతా యెరిగి ఉన్నదే. నబ్బుతో తలగడిగేవారు తలంటు స్నానంవల్ల కలిగే హాయిని ఆరోగ్యాన్ని అనుభవించ లేరు నాగరికత అభివృద్ధి యైనముఖం మరిగిన కొద్ది కొన్ని వ్యాధులు కూడా అభివృద్ధి అవుతున్న సంగతి అబద్ధం కాదు. ఆ కొన్ని వ్యాధుల్లో క్షయ అనేవ్యాధి ఒకటి. ఇటీవలకొన్ని సంవత్సరాలనుంచి ఈ వ్యాధి మరీప్రబలంగా అభివృద్ధిలోకి వస్తూనే యుంది. పూర్వం సామాన్యంగా ఉన్న క్షయ వ్యాధి యిప్పుడింత ప్రబలంగా ఉండడానికి పై కారణాలే కనిపిస్తవి. ఈ విధంగా మనం ఆరోగ్య సూత్రాలను గుర్తించి బలం కలిగే ఆహారాన్ని సేవించి శరీర బలం వృద్ధిజేసుకోవాలి. ఈ మార్గాలు కలుగ జేసుకున్నప్పుడే ఆర్థికంగా దేశాన్ని రక్షిస్తాం దేశవైద్యాన్ని అభివృద్ధిజేయగలుగుతాం దేశధాన్య విముక్తికి సాధనపరులమై అట్టి సంతానాన్నే పొందగలమని నా అభిప్రాయం.

రాజధాని కదలని ఆర్థిక మంత్రి

హైద్రాబాద్, జూన్ 23

ఈ సంవత్సరంలో యింత వరకు రాజధాని విడిచివెళ్ళని ఒకేఒక రాష్ట్ర మంత్రి ఆర్థిక, వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్.

1953 54 సంవత్సరంలో కూడ శ్రీవినాయకరావు చాల తక్కువ పర్యటనలుచేసి చాల తక్కువ ఖర్చుచేశారు. ఆయన గత సంవత్సరం ప్రయాణాలకు ఖర్చుచేసింది. రు. 1000 మాత్రమే.

మిగిలిన మంత్రులు, ఉపమంత్రులు ఎక్కువగా పర్యటనలు చేస్తుండటం పాఠకులకు విదితమే.

వివాహిత యువకుని ఆత్మహత్య

సికింద్రాబాద్, జూన్ 22

ఆదినారాయణ అనే వివాహిత యువకుడు నిన్న రెజిమెంటల్ బజారులోని తన తల్లి కొట్టువద్దకువెళ్ళి కదితలుపు మూసివేసిన తరువాత తాడుతో పీకకు ఉరివేసుకొని చనిపోయాడు.

ఈ పాపువద్దకు కొనుగోలుకైవచ్చిన ఒకడు యింటికప్పునుండి అతడు వ్రేళాడటంచూసి కేకలువేయగా చాలమంది ప్రోగువడ్డారు.

పోలీసులు మామూలు పంచనామా జరిపి ఆత్మహత్య అని తేల్చారు. ఆదినారాయణ మానసిక కలతలోఉన్నట్లు చెప్పబడుతున్నది.

శ్రీనగర్, లడక్‌ల విమానయానం

శ్రీనగర్, జూన్ 22

ఇండియన్ ఎయిర్‌లైన్సు కార్పొరేషన్ జూన్ 28 నుండి శ్రీ నగర్ లడక్‌లమధ్య 15 రోజుల కొకసారి విమానసర్వీసునడుపుతుంది.

లడక్ విమానాశ్రయం లేహపట్టణంలోఉంది. ఇది సముద్రపట్టానికి 12,500 అడుగులఎత్తులోఉంది. డక్కోటాలచే ఈ సర్వీసు నిర్వహింపబడుతుందని తెలుస్తున్నది.

ఆంధ్రహైకోర్టు

గుంటూరు, జూన్ 22

నూతన ఆంధ్ర హైకోర్టు జూలై రెండవ తేదీన కేంద్ర హోంమంత్రి డా॥ కె. ఎన్. కట్జూచే ప్రారంభించబడుతుంది. శ్రీ కోకా సుబ్బారావుగారు ప్రథమ చీఫ్ జస్టిస్ కాగలరు.

ఈ ప్రారంభోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ మెహర్చంద్ మహాజన్, సుప్రీం చీఫ్ జస్టిస్ శ్రీ పాతాల వెంకటరాజుమున్నారు, ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం, యితర మంత్రులు హాజరవుతారు.

శ్రీమురార్జీ దేశాయ్ కేంద్రానికి వెళ్ళే సంకల్పం లేదట

బొంబాయి, జూన్ 22

వచ్చే పార్లమెంటు సమావేశానికి ముందుగా ప్రధాని నెహ్రూ కేంద్ర ప్రభుత్వంలో తేసున్న మార్పులలో బొంబాయి ముఖ్యమంత్రి శ్రీమురార్జీ దేశాయ్ కేంద్రానికి వెళ్ళే సంకల్పములో లేరని తెలుస్తున్నది.

హోంమంత్రి, డిప్యూటీ ప్రధానిగా శ్రీమురార్జీ కేంద్రంలోనికి వెళ్ళినప్రసారాలనుబట్టి తయారవుతారనివార్తలు వెలువడినవి.

కాని శ్రీమురార్జీ బొంబాయి ముఖ్యమంత్రిగా మాత్రమే ఉంటారని అధికారరీత్యా నేడు తెలియవచ్చింది. రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగి బొంబాయిరాష్ట్రం ఆయనకు చాల చిన్నది అయిపోతే అప్పుడే శ్రీ మురార్జీ కేంద్రానికి వెళ్ళగలరని తెలుస్తున్నది.

నిజాం 5 కోట్ల ట్రస్టు

వివరాలు ప్రకటించాలని ప్రతిపక్ష నాయకుని అభ్యర్థన

హైద్రాబాద్, జూన్ 23

రాష్ట్ర శాసన సభలోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశ్‌పాండే రాజప్రముఖ్ నిజాంనవాబునృష్టించిన ట్రస్టులన్నిటి వివరాలు వెల్లడించవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు.

ఇటీవల నిజాం ఏర్పాటుచేసిన రు. 5 కోట్ల ట్రస్టులో "యిమిడియున్న ప్రకృతి"ని దేశ్‌పాండే విమర్శించారు. ఇలాంటి ట్రస్టు ఏర్పాటుకు తాను వ్యతిరేకిని కానన్నారు.

నిజాంను విశాలాంధ్రకు గవర్నరుగా ఆమోదిస్తూ ఆంధ్రప్రభుత్వ ఆర్థిక మంత్రి రాజప్రముఖ్‌ను "బాగానత్కరించారు". అని ఆయనన్నారు.

హైద్రాబాద్ ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ బి.ఎస్. మహాదేవ్‌సింగ్ కూడ ఈట్రస్టులో రాజకీయపాశాలు ఉన్నవని చెప్పారు. 5 కోట్ల నిధిని విమర్శించారు. ఈ లంచంవలన రాష్ట్రవిభజన, నిజాం పదవిభ్రష్టత తప్పవనిఆయనన్నారు.

జాగీర్దార్లకు కమ్యూటేషన్ చెల్లింపు

హైద్రాబాద్, జూన్ 24

జాగీర్దార్లు, హిస్సాదార్లు, సుజర్ అయాబులు మొదలైనవారికి ప్రభుత్వ ఖజానా తరఫున 19 జూలైనుండి చెల్లించవలసిన త్రైమాసిక సిస్తులు అక్కౌంటెంటు జనరల్ ద్వారా చెల్లించడం ప్రారంభమైనది. ఇంతవరకు కమ్యూటేషన్ చెల్లింపుఅనుమతి పత్రాలు జారీ చేయబడిన జాగీర్దార్ల జాబితా జాగీరు ఎడ్మినిస్ట్రేటరు కార్యాలయంలోనోటీసుబోర్డుపైనపెట్టబడి ఉన్నది. సంబంధించిన వ్యక్తులు జాగీరు అడ్మినిస్ట్రేటరు కార్యాలయానికి వెళ్ళి "ఇంటిమేషన్లు" తీసుకొని వాటిద్వారా ఆయా ఖజానాలనుండి చెల్లింపు అనుమతి పత్రాలు పొందవచ్చును.

అఖిల హయిద్రాబాదు కంగపుత్రి సంఘ మహాసభ

హయిద్రాబాదు, జూన్ 23

అఖిల హయిద్రాబాదు కంగపుత్ర సంఘ మహాసభ డి- 25, 26 మరియు 27 జూన్ 1954 శుక్ర, శని, మరియు ఆదివారము కాచీగూడెం రైల్వేస్టేషన్ సమీపములోయున్న తుల్జాభవనము నందు శ్రీ నందిరి బాలయ్యగారి అధ్యక్షతన జరుపబడును. గాన కంగపుత్ర సంఘీయులందరు (స్త్రీ పురుషులు బాలబాలికలు) కష్టమనుకొనక మహాసభలో పాల్గొని విజయవంతముగా జేయగలరని మనవి. పై మూడుదినములు సంఘీయులందరు తప్పక మహాసభలో పాల్గొని సంఘముపైనున్న ప్రేమోత్సాహములు, అభిమానము మరియు పట్టుదల ప్రకటించగలరని ప్రార్థించుచున్నాము.

డి-25-6-54 శుక్రవారము-; కార్యక్రమములు:-

ఉదయము 6-30నుండి 7-30వరకు హవనము 8-0నుండి 8-30వరకు ధ్వజారోహణము గౌరవనీయులగు జి. యస్ మేల్‌కోటే పి. డబ్ల్యు డి. మంత్రి, 9-20 నుండి 9-50 వరకు ఉద్ఘాటనోపన్యాసము గౌరవనీయులు కె. వి. రంగారెడ్డిగారు రెవెన్యూ మినిస్టరు హయిద్రాబాదు 9-50నుండి ప॥ 1-0 వరకు ప్రతినిధుల సమావేశము విషయ నిర్ధారణసభ. పగలు 2-0 సా॥ 5- 0 వరకు ప్రతినిధులసమావేశము. సాయంత్రము 6-0నుండి 6-10 ధ్వజ అవరోహణము, రాత్రి 6-10 నుండి 7-0వరకు స్వాగతాధ్యక్షోపన్యాసము ఎన్. యస్. లక్ష్మయ్య బి. ఎ. 7-0నుండి 7-30 వరకు అధ్యక్షోపన్యాసము శ్రీ నందిరిబాలయ్య గారు, 7-30నుండి 9- 30 వరకు బహిరంగసభ 9-30నుండి 10-30వరకు డ్రామా డి-26-6-54 శని వారము ఉదయము 6-30 నుండి 7-30 వరకు హవనము 7-30నుండి 8-0వరకు ధ్వజారోహణము 9-0నుండి ప॥ 1-0 వరకు ప్రతినిధుల సమావేశము పగలు 2-0 నుండి సాయంత్రము 4 వరకు కార్యకర్తల మరియు విద్యార్థులసమావేశము శ్రీమొక్కల బాలకృష్ణగారి అధ్యక్షతలో సాయంత్రము 4 నుండి 5 ప్రతినిధుల సమావేశము 6-నుండి 6-10 వరకు ధ్వజఅవరోహణము 6- 15 నుండి రా॥ 6-45 వరకు యోగాసన ప్రదర్శనము డా॥ బి. వెంకట్రావుగారు ఎస్ డి. రాత్రి 6-45 నుండి 9 వరకు బహిరంగసభ మరియు సంఘము రిపోర్టు

6,000 దూడల కొరకు ప్రణాళిక

పశుసంపద అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ శ్రద్ధ

బొంబాయి, జూన్ 23

పశుజాతి అభివృద్ధికొరకు మంచి జాతికి చెందిన ఆవులు, బర్రెల నుండి 6,000 ఆరోగ్యవంతమైన లేగ దూడలను పొందడానికి భారత ప్రభుత్వం ఒక ప్రణాళికను సుంజారి చేసింది.

నేటి మధ్యాహ్నం విమానంలో ఢిల్లీనుండి తిరిగి వచ్చిన బొంబాయి పాలకమిషనర్ శ్రీ ఖురోడీ ఈ విషయాన్ని వెల్లడిస్తూ తమ పర్యవే

అది అన్నిటికంటె విశిష్టమైనది-అది స్వదేశీ అయిన మిర్స్టియొక్క తయారి.

ADM.244 TL

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రకాశ్ పిక్చర్స్ వారి కానుక.

"బాలానందం"

(తెలుగు)

బూరెల మూకుడు కొంటె కిష్టయ్య

రాజయోగం.

బడికి పొయ్యే పిల్లలచే నటించబడినది.

మీ కుటుంబములో ప్రతి వ్యక్తి చూడవలసిన చిత్రం.

సాగర్ హైద్రాబాద్

చిత్ర సికింద్రాబాద్

చమ్రియా రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి

'శోభ'

తారలు: ఉషాకిరణ్, సునంద, మంజు.

లిబర్టీ హైద్రాబాదు.

నేడు 2 ఆటలు: 6-30, 9-30 గం॥

చమ్రియా రిలీజ్.

జాగీర్దార్ల ఋణపరిష్కార బోర్డు కార్యాలయము

హైదరాబాదు.

1952 సం॥ జాగీర్దార్ల ఋణపరిష్కార చట్టపు నియమము 21 [బి] క్రింద సాధారణ

ప్రకటన

ఇది సంబంధించిన వారందరికి

బంకట్‌లాల్ బద్రుకా సాకిన్ మహబూబ్‌గంజ్, హైదరాబాదు. చట్టముయొక్క సెక్షను 11 (1) క్రింద తాను ఈ క్రింద చూపబడిన వారికి యివ్వవలసిన అప్పు పరిష్కారము చేయుటకు యీ బోర్డుకు దరఖాస్తు యిచ్చినాడు.

(1) లష్కర్‌ఖాన్ (ఫోత్) కాయం ముకాం శ్రీమతి మంసున్నిసాబేగం సాకిన్ బాగేఆం హైదరాబాదు-ద.

కాబట్టి ఇందుమూలముగా ఆజ్ఞ యియ్యబడుచున్నది. దానిపై ఋణదాత యింకా యితర ఋణదాతలు పైవారినుండి తమకు రావలసిన ఋణము పట్టికను జాగీరుదారుల ఋణపరిష్కారచట్టపు నియమము (5) పికారి (3) ప్రకారము నిర్ణీతఫారము నెం॥ 3 లో ఈ నోటీసు ప్రకటింపబడిన నెలరోజులలోపల బోర్డువద్ద సమర్పింపవలెను. యీ ముద్దతు అయిన తరువాత ఏ విజ్ఞాపనలు అంగీకరింపబడవు. అవి అన్నియు నిష్ఫలముగా భావించబడును. ఈ రోజు 17 జూన్ 1954 నాడు నా సంతకముతో బోర్డు ముద్దరితో జారీచేయబడినది. మీ రందరు ఆ రోజున తప్పక హాజరుకాగలరు.

సం॥ కార్యదర్శి.

గ్రామ వార్తలు

దండేపల్లి గ్రామపు చెరువు కుంటల దుస్థితి

దండేపల్లి, జూన్ 23

యీ గ్రామంలో పూర్వచెరువు అనునది కలదు. యీ చెరువుక్రిందసుమారు (450) యెకరములు సాగుకాగలదు. సుమారు 7.8సంవత్సరములనుండి చెరువులో యెంతమాత్రము నీరు నిలచుటకు వీలు లేదు. యెందుకనగా కట్టకు గండ్లుపడి రెండు తూములు కూలిపోయి చేడిలుపోయినవి. పెద్దతూము కెనుక నీరుప్రవహించుటకు రవుతుకట్టడముతో పెద్దమాటు నిర్మించబడియుండెను. అట్టిమాటు కూడా 6,7 సంవత్సరముల క్రిందట పూర్తిగా కూలిపోయినది. ప్రతి సంవత్సరము వర్షములు పడి నీరు రావటమే కాని చెరువులోమాత్రము నీరు నిలచుట లేదు. గ్రామ ప్రజలు ప్రతిసంవత్సరము మట్టితో కట్టలుపోసికొని కాలము గడుపుచుండిరి. కాని మధ్యలో పెద్దవర్షములు పడినచో మట్టితో నిర్మించుకోబడిన కట్టలు కొట్టిపోవుచు నానాబాధలకు ప్రజలు గురికావలసి వచ్చుచుండెను. చెరువు మరమ్మతుగురించి యెన్నియోసార్లు పై అధికారులవద్ద లిఖితపూర్వకంగా మొరలిడుకొనుచుంటిమి కాని, యేలాటి ఫలితం లేదాయెను. యెన్నియోసార్లు తహసీలుదారుగారితో విన్నవించుకుంటిమి. కాని వారిదృష్టికి అనలేరాదాయెను. తామీరాతు వారితో యెప్పుడు తెలుపుకున్నా మేము మీ గ్రామంకు రాగలము చూడగలము అనుటమో లేక యీ సంవత్సరము డబ్బు గంజాయిషు లేదనియో కాలము బుచ్చుచున్నారు. (ఒ. వి.)

హుజూరు నగరు తాలూకాలో కమ్యూనిస్టుల ప్రచారం

హుజూర్‌నగరు, జూన్ 23

ఈతాలూకాలో కమ్యూనిస్టులు ప్రస్తుతం అన్ని పేషాలు వదలి నందికొండ, నిళాలాంధ్ర నాటకం ఆడుచున్నారు. యీతం పార్టీలు యేమాలోనూ యేలాంటి ఆందోళనచేయుటము లేదు. కమ్యూనిస్టులు మాత్రం, చందాలు, చేసి సభలు జరిపి, మీటింగులలో నందికొండకట్టించుతున్నాము, నిళాలాంధ్రి కూడ ఏర్పరుచుతున్నాము. అనిమీటింగులలో చెప్పుకుంటూ యున్నారు. నిజంగా యీఅమాయిక ప్రజలుకొంతకుంది యీ గారడివాండ్ల మాటలను నమ్ముతునే యున్నారు. వాస్తవంగా నందికొండను కట్టించేదిఎవరూ? అనలు చేసేపని అంతయును ప్రభుత్వము అయితే వీరు ప్రజలకు చెప్పుకొనటం, నందికొండమానుంచే అవుతూయున్నది అని వీరు అమాయిక ప్రజలనుమోసము చేసిచందాలువసూలుచేసుకొని హాయిగా తాలూకాలల్లోఖర్చుకు వుపయోగించుకుంటూ యున్నారు. యిటువంటివారి మోసమునకు ప్రజలు పాల్పడరాదు. (ఒ. వి.)

'వినిమయదారుల కో ఆపరేటివ్ స్టోర్స్'

జగిత్యాల: జూన్ 23

తేది 20వ జూన్ 1954రోజున ఉదయం 10 గంటలకు స్థానిక టాక అడ్డి డుకాణంలో శ్రీయుత డి. హన్మంతరావు బి. ఎ. (కరీంనగర్ జిల్లా ప్రసిడెంట్ కాంగ్రెసు) గారి అధ్యక్షతన వినిమయదారుల కో ఆపరేటివ్ స్టోర్స్ స్థాపించుటకు స్థానికపురప్రముఖులతో ఒక సమావేశము జరుపబడినది.

యీ సమావేశములో పందమంది వరకు పాల్గొన్నారు. శ్రీ డి. హన్మంతరావు గారు యీ 'కొనుగోలుసహకార సంఘం స్థాపించడంవలన కలుగు లాభాలు, సదుపాయాలు వివరీకరించిరి. అందరు యీ స్టోరును స్థాపించుటకు సుముఖంగా ఉన్నందున యీ క్రింద సూచించిన వాండ్లతో ఒక ఉపసంఘం ఏర్పాటు చేయనయినది.

ఈ ఉప సంఘం వాటాదారులను ప్రోగుచేయుటకు మరియు నియమావళి సిద్ధపరచుటకు కృషిచేయగలదు.

శ్రీయుత డి. హన్మంతరావు బి.ఎ. కరీంనగర్ జిల్లాకాంగ్రెసు ప్రసిడెంట్ బి. గోపాల్‌మల్లేశం బి.ఎ.ఎల్.ఎల్.బి. వనమాల లక్ష్మణ్ సెక్రటరీ పి వర్సు సాంసైటి, రాంనారాయణ మేనేజర్ జవహర్ టాకీస్, ఎ. రమాకాంతం మునిసిపల్ కౌన్సిలర్, బి. వెంకన్న గుప్త, జవ్వాజి జగన్నాథం గుప్త:

ఈ ఉపసంఘమునకు శ్రీరాం నారాయణ గారు కన్వీనర్‌గా నియమింపబడినారు.

హార్దికమైన వీడ్కోలు

సిరిసిల్ల, జూన్ 23

శ్రీ రంగాచార్యులు స్థానిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీశైల నుండి ఓరుగల్లుకోటకు బదిలీ అయినారు. శ్రీవారు సారస్వత సేవకులు శ్రీశైలలో సారస్వత సమావేశముల్లోను ఇతర వినోద కార్యక్రమములలోను వీరికి ప్రత్యేకమైన ఆసక్తికలదు. 1334 ఫసలిలో స్థాపించబడిన నారయాంధ్రి భాషా నిలయము రజాకారులకాలమునుండి మూలబడియుండగా దానికి స్థానిక దేశాయీలనుండి భూమిని సంపాదించుటకు భవన నిర్మాణమునకు కృషిచేసినాడు. గ్రంథాలయమును అభివృద్ధి పరచుటకు తోడ్పడినారు. ఈ తబాదిలా నందర్భంలో వీరికి హార్దికమైన వీడ్కోలు ఇవ్వబడినది. ఒ. వి)

డెవలప్‌మెంటు కమిటి

ధారూరు, జూన్ 23

తేది 20-6-1954 ఉదయం శ్రీ బి. డి. వో తాలూకా వికారాబాదుగారి అధ్యక్షతలో ధారూరు గ్రామములో ఎఫ్. ఇ ఎఫ్. క్రింద గ్రామ ప్రజలు వసర్కారి ఉద్యోగులు కల్సి గ్రామాభివృద్ధికు పూనుకొన్నారు. తదుపరి గ్రామీణులు ప్రతి ఆదివారంనాడు ఉదయం (2) గంటలు ఇదేమాదిరి పని జరుపుటకు నిర్ణయించుకొన్నారు.

బహిరంగ సభలు

సిరిసిల్ల, జూన్ 23

సిరిసిల్లతాలూకా కమ్యూనిస్టు నాయకులైన శ్రీ అమృతలాల్ గారు చీర్లవంచ, విలాసాగరం, కోనారావుపేట, నిమ్మపల్లి, కనగర్తి, మొదలగు గ్రామాలలో పర్యటిస్తూ సభలు జరిపినారు. రైతుకూలీ ఐక్యతకై ప్రతిగ్రామములో సంఘాల నెలకొల్పుకోవాలని ఉద్బోధించినారు. కోనారావుపేటలో 2వేల మంది ఉత్సాహముతో స్వాగతమిచ్చారు.

నల్లగొండజిల్లాలో ఐ.ఎన్.టి.యు.సి.

భువనగిరి, జూన్ 23

తేది 22-6-54 తేదీన ఐ. ఎన్. టి. యు.సి. హయిద్రాబాదుశాఖ శ్రీ డి. లక్ష్మయ్యగారిని ఐ..న్.టి.యు.సి. నల్లగొండజిల్లా సెక్రెటరీగా నియమించినది. వీరు నల్లగొండలో మరియు ఆ తాలూకాలలో పని ప్రారంభించగలరని ఐ.ఎన్.టి.యు.సి. హయిద్రాబాదు ప్రెసిడెంటు టి. అంజయ్యగారు తెలియపరుస్తున్నారు. ప్రస్తుతం దీని కార్యాలయమును భువనగిరిలో ఏర్పాటుచేయగలరు.

జాతీయ నాటక పోటీలు

ఆంధ్రదేశంనుంచి అత్యధిక దరఖాస్తులు

న్యూఢిల్లీ, జూన్ 23

జాతీయ నాటక పోటీలలో పాల్గొనవలసినదిగా లోగడ 13 భాషలవారికి ఆహ్వానాలు పంపబడ్డాయి. ఇప్పుడు ఇంగ్లీషు, ఉర్దూ భాషలవారికి కూడ ఆహ్వానాలు పంపడానికి నాటకపోటీల సంఘంవారు నిర్ణయించారు. అన్ని భాషలలోను పోటీలలో పాల్గొనదలచినవారు జూలై 5వ తేదీలోగా తమ దరఖాస్తులను పంపాలి.

పోటీదారుల వద్దనుంచి ఇప్పటికి 450 దరఖాస్తులు వచ్చాయి. తెలుగు ప్రాంతమునుంచి 204, మరాఠీ నుంచి 82, హిందీనుంచి 35, కన్నడం 27, గుజరాతీ 20, బెంగాలీ, తమిళం 12, ఒరియా 12, కాశ్మీరీ, పంజాబీ, మళయాళం,సంస్కృతఒక్కొక్కదానిలో పదికి తక్కువగాను వచ్చాయి. ఆంధ్రదేశములో వచ్చినవే మిగతా అన్నింటికంటే యెక్కువ.

సంగీత నాటక పరిషత్తు తరఫున ఢిల్లీలోని నాట్య సంఘంవారు ఈనాటకపోటీలను నిర్వహిస్తున్నారు ఈ నాటకపోటీ కార్యనిర్వాహక వర్గము ప్రెసిడెంటుడాక్టరు బి. వి. కేస్కార్ శ్రీ పి. యమ్. లాల్ ఐ. సి. యస్. జాతీయ నాటకపోటీ ఇండియాలో జరపడం ఇదే తొలిసారి. ఈ పోటీలో ప్రదర్శించబడే నాటికలు మూడువర్గాల క్రింద విభజించబడ్డాయి. జానపద నాటకాలు,పౌరాణిక నాటకాలు,ఆధునిక నాటకాలు, న్యూఢిల్లీలోనిఅక్టోబర్ 5తోలోని 27వ నంబరు గృహములో ఈ సంఘంవారు తమ కార్యాలయం ఏర్పాటు చేసుకొన్నారు.

పారిశుద్ధ్యఆవశ్యకత

వ్యాధులు రాకుండుటకు మార్గాలు

హయిద్రాబాద్, జూన్ 22

వ్యాధులు వచ్చిన తరువాత చికిత్స చేయుటకంటె రాకముందే జాగ్రత్త పడుట మంచిది. అని "గాంధీజీ" ప్రకృతి విధానము గురించి "హరిజన" పత్రికద్వారా భారతప్రజలకు తెలిపినవారు. మన ఆహార విహారములలో జాగ్రత్తగనున్న యెడల తొంభైపాళ్ళు వ్యాధులనుండి తప్పించుకొన వచ్చును.

వ్యాధులు రాకుండ చేయుమార్గములలో పరిశుభ్రత మిక్కిలి ప్రధానమైనది. భారతీయ నాగరికతకు పునాది పరిశుభ్రత. విద్యమెత్తుకొని తిను బీదవాడు కూడ ఆరోగ్యముంటే ఈ రోజుల్లో తెలుసుకుంటాడు. హిందూఆచారములు అనేకములు పాశ్చాత్య వ్యామోహముచేత మారిపోవుచున్నవి. నవనాగరకులు పడకనుండి లేవకపూర్వమే, నోరు కడుగుకొనకుండనే వేడివేడి టీ, కాఫీలు త్రాగుచున్నారు. నోటిఅరుచి వల్లనే చిన్నవయస్సునందే పళ్ళుఊడిపోయి దొంగపళ్ళు కట్టించుకోవలసి వస్తుంది. ఉదయము లేచినది మొదలు రాత్రి నిదురపోవువరకును ఆరోగ్యమును కాపాడుకొనగోరువారు ఏరీతిని నంచరించవలెనో, ఆ పద్ధతులన్నిటికి ఆయుర్వేద శాస్త్రమునందు చెప్పబడెను.

వ్యాధులు రాకుండ తమ శరీరమును రక్షించుకొనగోరువారు మొట్టమొదట శరీరము యొక్క నిర్మాణమును గూర్చి కొంత తెలుసుకొనవలెను.

మనచుట్టునుండు ప్రపంచమునంతను మనము మన అయిదు ఇంద్రియముల ద్వారా తెలుసుకొనుచున్నాము. చెవి మూలమున శబ్దమును, త్వక్కు మూలమున స్పర్శ మును, కంటిమూలమున సమస్త వస్తువులరూపములను, నాలుక మూలముగ రుచియు, ముక్కు మూలమున వాసనను గ్రహించుచున్నాము. మన శాస్త్రముల ననుసరించి ఆకాశము వాయువు, అగ్ని, జలము, పృథివిఅని అయిదు మహా భూతములు వరుసగ అగ్నిమహాభూతములు ఉత్పత్తియైనవనియు దీనికిపంచభూతసిద్ధాంతమనియు పేరు.

ఆయుర్వేదాన్ను సారముగ ఆకాశము వాయువునుచేరి వాతముగను, అగ్ని పిత్తముగను, జలమును పృథివిని చేర్చి కఫముగను మూడు ధాతువులుగా నిర్ణయించిరి. ధాతువు అనగా శరీరము పోషించునది అని అర్థము పంచ భూతములు జడపదార్థములు అనగా ప్రాణము లేనివి. ఘనపదార్థముగా నమిలితినబడు అన్నము, ద్రవపదార్థముగా త్రాగబడునీళ్ళు, పాలు మొదలగునవి వాయు పదార్థములుగా పీల్చబడుగాలి ఇవి మూడు రకములగు జడపదార్థములును జఠరాగ్నిచే జీర్ణమయి నచేతనమగు ఆహారరసముగా తయారగును. పాలనుండి పెరుగు, నెయ్యి తయారగునట్లు ఈ ఆహార రసము మనశరీరమందలి అగ్నులచే తిరిగి పక్వమై రసను రక్తము, మాంసను, మేదస్సు, కొవ్వు అస్థి, మజ్జ, యీ ముకమధ్యనుండు కొవ్వు, శుక్రము అను ఏడు ధాతువులుగా పరిణామము నొంది శరీరమును ధరించి పెంచుచుండును. ఈ సప్తధాతువులును తయారగునప్పుడు ఆహార సారము కొంత ధాతుపదార్థముగా నేర్పడును. పనికిరాక మిగిలిపోయిన చెత్త పురీషము మూత్రము స్వేదము అను మూడు రకముల మలములుగా నేర్పడి అనుదినము బహిర్గతములగుచుండునని ఆయుర్వేద శాస్త్రమునందు వివరించబడినవి. యివియేగాక ఆరోగ్యమునకు ఉష్ణోదకము మిక్కిలి అవసరమని కూడ వివరించిరి.

ఉష్ణోదకపానము చాల ప్రాముఖ్యమును కలిగియున్నది కావున ఉష్ణోదకపానమువలన శరీరమునందు గలుగు మార్పులను గూర్చి కొంత తెలుసుకొందుము.

మన నిత్యజీవితమునందు నీటికి గల ప్రాముఖ్యము మరిదేనికిన్నీ లేదు. నీరు మనకు జీవనాధారము అందు వేడి నీరు అత్యంతములైన ఉపయోగములనుగలిగియున్నది. ఒక్కొక్కప్పుడు జీవశక్తి కలుగ చేయును. అజీర్ణవ్యాధులందును రక్తమాలిన్యమునందును, శరీరమునందు ప్రతి ధాతువునను మాలిన్యములు పోగుగా సంచితమై యున్నప్పుడును. పైత్య వ్యాధులందును ఉష్ణోదక పానమువలన అత్యద్భుతములగు ఫలితములు కలుగుచున్నవి ఎక్కువ భాగం మనలో ఎవరును సహజజీవనాన్ని కోల్పోయినాము. కాయకష్టము లేకుండా శరీరముఅలవకుండా, చెమట పొయ్యకుండా జీవించేవాళ్ళ సంగతి చూస్తున్నాము. వారు నిజానికి ఎప్పుడూ రోగగ్రస్తులే వీరికి నీటి అవసరం ఉండదు. దాహము వెయ్యను అసలా పేకినా కాఫీత్రాగుతారు ఉష్ణోదక పానమురలన ఆమాశయము నందును జీర్ణాశయము నందును ప్రేగులయందును నిలువయున్న ఆహారము సగము నీరై దగను జీర్ణముగాని పరిస్థితిలో నేమిగిలినిలువయుండిపులుగు క్రుళ్ళును. ఇట్టి మురుగునంతటిని ఉష్ణోదక పానమువలన దేహమునుండి సునాయాసముగను స్వభావ సిద్ధముగను, తెలువరింప సాధ్యమగును ఉష్ణోదక పానమువలన రక్తము పరిశుభ్రముగా శోధింప బడును అంతేకాదు దేహశుద్ధి కూడా చేయును అది ఎట్లున్న మనము పుచ్చుకొన్న ఉష్ణోదకముజీర్ణాశయము ద్వారా హృదయమును ప్రవేశించి అందుండి రక్తములో కలియును రక్తముతో శరీర అంతయు ప్రతిఅణువునను వ్యాపించును. ప్రతిఅణువునుచక్కగా కడిగి మాలిన్యములను తిరిగి రక్తప్రవాహములోకలిసి మూత్రపిండముద్వారాను చెరగముద్వారానుమరియు ఇతర మార్గముల ద్వారాను లోని మురికి నంతయును బయటకు పంపును. ఆరోగ్య మార్గాలలో ముఖ్యంగా ఉష్ణోదక సేవన వ్యాధినివారణోపాయమని ఆయుర్వేద శాస్త్రము చెప్పుచున్నది.

వరిపంట అభివృద్ధి

భారత ప్రభుత్వకృషి

కొత్తఢిల్లీ, జూన్ 23

ఇండియాలో జపానుపద్ధతిలో వరిసాగును అభివృద్ధిచేయడానికి ఆరుగురు కేంద్ర ప్రచారోద్యోగులు నియమించడముద్వార ఇండియా ప్రభుత్వం ఆ విషయములో మరొక అడుగు ముందుకువేసింది.

ఈ క్రింది ప్రాంతాలకు వారు నియమించబడ్డారు.

(1) యు. పి. రాజస్థాన్, జమ్ము అండ్ కాశ్మీర్, పెప్సు, హిమాచల ప్రదేశ్.

(2) హయిద్రాబాదు మధ్యప్రదేశ్ ఆంధ్ర.

(3) మద్రాసు, మైసూర్, కూర్గు, తిరువాన్కూర్ కొచ్చిన్.

[4] బొంబాయి, సౌరాష్ట్ర, కచ్ భారత్, భోపాల్.

[5] బిహార్, ఒరిస్సా.

[6] పశ్చిమ బెంగాల్, అస్సాం, మణిపూర్, త్రిపురపై ఆరుగురుఉద్యోగులు రాష్ట్ర వ్యవసాయ శాఖలకుచెందిన అనుభవజ్ఞులు వీరుకేంద్ర ప్రభుత్వానికి తోడ్పడడమేగాక రాష్ట్రప్రభుత్వాలకుకూడ ప్రచారంలోను, ప్రదర్శనాలలోను తోడ్పడుతారు. ఇండియా ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమము విజయవంతం కావడానికి వీరు కృషి చేస్తారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 23

ఇండియాలోని ప్రజా వినియోగ విద్యుచ్ఛక్తి కేంద్రాలలో ఈసంవత్సరం ఫిబ్రవరి నెలలో ఉత్పత్తి చేయబడిన విద్యుచ్ఛక్తి జనవరినెలలోకంటె 3 కోట్ల 80 లక్షల కిలోవాట్ గంటలు తక్కువ. ఫిబ్రవరిలో మొత్తం 54 కోట్ల 27 లక్షల కిలోవాట్ గంటల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయబడింది.అందులో 45 కోట్ల 14 లక్షల కిలోవాట్ గంటల విద్యుచ్ఛక్తి వినియోగదారులకు విక్రయించి బడింది. మొత్తం 642 విద్యుచ్ఛక్తి కేంద్రాలు ఈ అంచనాలలో చేర్చబడ్డాయి.

[illegible] ఫిబ్రవరిలో 49 కోట్ల 34 లక్షల కిలోవాట్ గంటలు ఉత్పత్తి చేయబడి 4 కోట్ల 74లక్షల కిలోవాట్ గంటల విద్యుచ్ఛక్తి విక్రయించబడింది.

ఈజిప్టు సైనికాధికార్లకు శిక్షలు

కైరో, జూన్ 22

ప్రస్తుత ప్రభుత్వానికివ్యతిరేకంగా తిరుగుబాటుచేయడానికి ప్రయత్నించారనే నేరంపై 6 గురు సైనికాధికారులకు ఈజిప్టు రెవల్యూషనరీ కోర్టు నేడు శిక్షలనువేసింది. క్యాప్టెన్ అలీ అహ్మద్ ఎల్ మిస్రీకి 15 సంవత్సరాల శిక్ష, మరొకఇద్దరికి పది సంవత్సరాల శిక్ష ఇంకొకనికి ఏడుసంవత్సరాలశిక్ష వేయబడినది. మిగతావారికి ఒక సంవత్సరము లగాయతు అయిదు సంవత్సరాలవరకు శిక్షలువేయబడినవి. ఇద్దరు ఆఫీసర్లు సైన్యంనుండి తొలగింపబడినారు.

(యు.పి.ఐ)

ముఖ్యమంత్రి

కాశ్మీరు నుండి తిరిగి రాక

హయిద్రాబాద్, జూన్ 22

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు నేడు కాశ్మీర్ నుండి హయిద్రాబాద్‌కు తిరిగి వచ్చారు.

ముఖ్యమంత్రి అసలు జూన్ 25వ తేదీన హయిద్రాబాద్‌కు రావడానికి కార్యక్రమం వేసుకొన్నారు. కాని మూడురోజుల ముందుగనే తిరిగి వచ్చారు.

ముఖ్యమంత్రి హయిద్రాబాదు నుండి జూన్ 5 వ తేదీన బయలుదేరి పునరావాసమంత్రుల సమావేశానికి హాజరయ్యేనిమిత్తం కాశ్మీర్ వెళ్ళడం పాఠకులకు విదితమే. తన ఆరోగ్యాన్ని కాపాడుకొనడానికి కాశ్మీరులో భూ సంస్కరణలు పరిశీలించడానికి ఉద్దేశించి ఆయన కాశ్మీరు లోయలో కొన్నిరోజులు గడిపారు.

ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు కాశ్మీర్ రెవిన్యూశాఖకార్యదర్శిని భూసంస్కరణల కమీషనర్‌ను కలుసుకొని వారి భూసంస్కరణలు వాటి అమలునుగురించి అన్ని విషయాలు గ్రహించారు.

హయిద్రాబాద్ శాసనసభ గత సంవత్సరం కౌలుదారి సవరణ బిల్లును ఆమోదించి ఈబిల్లుక్రింద కుటుంబ, ఆర్థిక పరిమితులను నిర్ణయించడానికి ఏడుగురుగల భూమికమిషన్‌ను నియమించడం పాఠకులకు విదితమే.

గతరాత్రి ఢిల్లీలో ముఖ్యమంత్రి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూను కలుసుకొన్నారు.

విమానాశ్రయంవద్దముఖ్యమంత్రిని గృహమంత్రి శ్రీబిందూ,పోలీసుకమీషనర్ ఎదుర్కొన్నారు.

డ్రైడాక్ నిర్మాణానికి కేంద్ర సంకల్పం

విశాఖలో ఓడల నిర్మాణం మరమ్మతులు

మద్రాసు, జూన్ 22

భారత ప్రభుత్వ ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కె. సి. రెడ్డి నైలాన్ షిప్పు యార్డును పరిశీలించి నేడు మద్రాసుకు వచ్చి నప్పుడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ విశాఖపట్టణంలో డ్రైడాక్‌ను నిర్మించడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని, అదికొద్ది సంవత్సరాలలో పూర్తి అవుతుందని చెప్పారు.

విశాఖలో డ్రైడాక్ పూర్తి అయినప్పుడు ఓడలను మరమ్మతు చేయడం, ఓడల నిర్మాణపనికి సౌలభ్యం ఉంటుందని ఆయనన్నారు.

(యు.పి.ఐ.)

హైద్రాబాదులో ఎక్కువపున రావాస సమస్యలేదు

ముఖ్యమంత్రి ప్రకటన

హయిద్రాబాదు, జూన్ 22

కాశ్మీర్ నుండి నేడు యిక్కడికి తిరిగివచ్చినముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు చాల ఉత్సాహముగా కనపించారు. ఆయనఆరోగ్యం చాల బాగుపడినట్లు కనిపిస్తున్నది.

రాష్ట్ర పునరావాసమంత్రుల సమావేశానికై కాశ్మీర్ వెళ్ళినముఖ్యమంత్రి హయిద్రాబాదులో ఎక్కువగా పునరావాససమస్య లేదన్నారు. "మీరు కాశ్మీర్ నుండి ఏమితెచ్చారు?" అనే ప్రశ్నకు ఈ సమాధానముయిచ్చారు.

కాశ్మీర్ రాజధానిలోఉన్న కొద్ది రోజులలో ముఖ్యమంత్రి అక్కడి నూతన వ్యవసాయ కౌలుదారి చట్ట అమలును పరిశీలించారు.

రేడియం ఇన్‌స్టిట్యూట్

ఇంతవరకు రు. 15,825 విరాళాల సేకరణ

హయిద్రాబాద్, జూన్ 22

కేన్సర్ వ్యాధిచికిత్సకు హయిద్రాబాదులో రేడియం ఇన్‌స్టిట్యూట్ స్థాపించడానికిగాను పౌరులనుండి రు. 15,824-4-6 విరాళాలుగా సేకరించబడినవి.

రేడియం ఇన్‌స్టిట్యూట్‌కు నిధిని సేకరించేనిమిత్తం భారతసమాజసేవా సంఘ హయిద్రాబాదుశాఖ హయిద్రాబాదుప్రభుత్వ అధ్వర్యణలో మంచి బహుమతులతో రేఫిల్‌ను జరుపుతున్నది. రేఫిల్‌టికెట్లు అక్టోబరు 15 వ తేదీ వరకు అమ్మబడుతాయి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక

బెంగుళూర్, జూన్ 23

ప్లానింగు కమిషన్ డిప్యూటీచైర్మెన్ వి టి. కృష్ణమాచారి బెంగ్లూరు కార్పొరేషను మేయర్ నీతారామ్ యిచ్చిన విందులో మాట్లాడుతూ భారతప్రభుత్వం అమలు జరుపబోయే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రథమ పంచవర్ష ప్రణాళికకన్నా పెద్దదని, దాన్ని విజయవంతంచేయుటకై ప్రజలు అధికంగా త్యాగాలు చేయాలనీ అన్నారు. (యు.పి.ఐ)

9 వ సంయుక్త వారం

బసంత్ పిక్చర్స్ వారి

అలిబాబ మరియు నలుబది దొంగలు

స్టేట్ టాకీస్ నయాపూల్. దిల్షాద్ టాకీస్ హయిద్రాబాదు.

నేటిరాత్రి నేటిరాత్రి

'మనోహర'

7 వ వారము రాయల్ హైద్రాబాదు (హిందీ)

4 వ వారము ప్యారడైస్ సికింద్రాబాదు. (తెలుగు)

వారపేళ్ళవ్యాపారరేటు

గుబ్బాబుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
(కర్దారు రేట్లు)
హైద్రాబాద్ 23-6-1954
120 శేర్ల పల్లాకిక్కంజికి

పన్సు	120-0-0 158-0-0
పెనళ్ళు	23-8-0 25-0-0
దొడ్డు బియ్యం	42-12-0 43-8-0
సెంబర్లు	48-0-0 50-0-0
గొట్ట బియ్యం	40-0-0 41-8-0
సాంబర్లు	53-0-0 58-8-0
నూకలు	28-0-0 36-0-0
గోధుమలు	49-0-0 56-0-0
కందులు పెద్దవి	23-0-0 24-8-0
కందులు చిన్నవి	19-8-0 20-8-0
మినుములు	30-0-0 33-8-0
లంకలు	24-8-0 25-0-0
సెనగలు	29-10-0 31-0-0
ఉలువలు	21-8-0 21-12-0
వెల్లం	45-0-0 49-0-0
తెల్లతొన్నలు	31-0-0 36-0-0
మిరువకాయలు	270-0-0 330-0-0
ఉల్లిగడ్డ	12-0-0 13-8-0
చింతపండు	100-0-0 130-0-0
కుసుమలు	29-0-0 32-0-0
తెల్లనువ్వులు	80-0-0 95-0-0
ఇలాతిపలుకుచిన్నది	46-0-0

(నంచి 1 కి)

ఆముదాలు	38-8-0 39-0-0
పెద్ద కందిపప్పు	33-0-0
చిన్న కందిపప్పు	29-0-0 30-0-0
సెనగపప్పు	38-0-0 40-0-0
పెసరపప్పు	37-0-0
మినపపప్పు	51-0-0 52-0-0
లంకపిండి	34-0-0 36-0-0

16 శేర్ల కుణుము

ధనియాలు	7-0-0 8-8-0
వోము	4-8-0 5-0-0

40 శేర్ల కుణుము

నెయ్యి	120-0-0 130-0-0

ఈ ప్రకారము ఈరోజు అయిన ధరలువ్రాయించినాము. గిట్టినవర్తకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

బొంబాయి మార్కెట్

బొంబాయి జూన్ 23

బంగారంతులు 1 కి	83-10-0
వెండి తులు 100 కి	150-8-0
నగదు	57-0-0

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, జూన్ 23

ప్రారంభం	33-84
ముగింపు	33-85

గొప్ప వేలం

తాలూకా జనగామ స్థానికములో ఒక పెంకుటిల్లు అన్ని వసతులు గలిగి మంచి కుటింబీకులు, వ్యాపారస్తులు నివసించుచోటు. ఇట్టి ఇల్లు దొరకడము కష్టము 27 వ జూన్ 1954 తేది ఆదివారము 10 గంటలకు వెల నిర్ణయములేకయే పూర్తి సేబారా వేలం వేయబడును. ఈ ఇల్లు జనగామ తాలూకా అంజుమన్ ఇద్మాది బాహమీలో రహన్ పెట్టబడినది. రిజిస్టరీ సమయములో రద్దు చేయించబడును.

మెజస్టిక్ గవర్నమెంటు
అండ్ పబ్లిక్ ఆక్షనర్సు
మోజంజాహీ మార్కెట్.
khan & Sons

సర్ ఎడ్మండ్ హిల్లారీ

భారత ప్రభుత్వానికి
కృతజ్ఞతలు

కొత్తఢిల్లీ, జూన్ 22

షెర్పా టెన్‌సింగ్‌తో పాటు ఎవరెస్టు శిఖరాన్ని గతనంవత్సరం ఎక్కగలిగిన న్యూజీలాండ్ పర్వతారోహకుడు సర్ ఎడ్మండ్ హిల్లారీ భారత ప్రభుత్వానికి భారత వైమానికదళానికి తనను తన అనుచరులను కలకత్తాకు చేరవేయడంలో తోడ్పడగలిగినందుకు కృతజ్ఞతల తెలిపారు.

(యు. పి. ఐ)

సవరణ

23-6-54 నాటి గోలకొండ పత్రికలో 4 వ పేజి మొదటి కాలంలో "బైనామా హెచ్చు రిక" అను ప్రకటనలో ఇంటి నెం. బి. 164 కు బదులు 154 అని తప్పు పడినది. పాఠకులు గమనింప గలరు.

మేనేజరు
ప్రకటన శాఖ.

నోటీసు

నామోక్కిలగు శ్రీ అంజయ్య వల్దు రామయ్య కులము అయ్యవారు సాకిన్ బాలాగంజ్ చేరూన్ లాల్‌దర్వాజ హైద్రాబాద్ ఇంటి నెం. పాతది 801 దువ్వం చేరూన్ హల్కా 2, కొత్తది II. S. 6- 803 నుండి 805 శ్రీ. కె. సత్యనారాయణ వల్దు వెంకట రామయ్య కులము కోమటి నివాసము నారాయణగూడ హైద్రాబాదు వ. గారినుండి వారి స్వంతఆస్తియగు ఇల్లు కొనుటకు ఒప్పందముచేసికొని బైనామా కూడ అయినది. కావున ఇట్టి ఇంటి విషయమై నామోక్కిలు కొనుటకు ఎవరికైనపనిమైన చట్టప్రకారము శాస్త్ర ప్రకారము మరి ఎవ్విధమైన ఆక్షేపణ ఉన్న తమతమ వసీకాలు, దస్తావేజుల యుక్తం వారము దినములలో నా దప్తర్‌కు లేక నామోక్కిలు ఇంటికి పోయి తెల్పుగలరు. గడువు దాటినట్లు ఇల్లు ముకమ్మలు బైరిజిస్టరీ నామోక్కిల్ పేర చేయించబడును. తర్వాత ఎవరి ఆక్షేపణ చెల్లనేరదు.

ఇట్లు
విశ్వనాథరావు, అడ్వకేటు,
కాంబాగ్ B. 11. 161 హైద్రాబాదు.

సెంట్రల్ రైల్వే
టెండరు

ది కంట్రోలర్ ఆఫ్ గ్రాయిన్ పాప్సు సెంట్రల్ రైల్వే 3 వ ఫ్లోర్, వి. టి. ఎక్సి బిల్డింగ్, బొంబాయి, వారు సెంట్రల్ రైల్వే గ్రాయిన్ పాపులు సికింద్రాబాదులారకు తుర్‌దల్ మరియు గ్రామ్‌దల్ ప్రతిది 1100 మణుగులు నప్పయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు డాక్యుమెంట్లు సెట్టు 1 కి రు. 1-0-0 చెల్లించిన ది కంట్రోలర్ ఆఫ్ గ్రాయిన్ పాప్సు, సెంట్రల్ రైల్వే బొంబాయి వి. టి. లేక అసిస్టెంటు కంట్రోలర్ గ్రాయిన్ పాప్సు, సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు నుండి కాని పొందవచ్చును.

టెండర్లు 30-6-54 తేది ఉ॥ 10-0 గంటలకు ముందుగా కంట్రోలర్ ఆఫ్ గ్రాయిన్ పాప్సు సెంట్రల్ రైల్వే 3 వ ఫ్లోర్ ఎక్సి బిల్డింగ్, బొంబాయి వి. టి. వారికి చేరవలెను.

టెండర్లు

1. హైద్రాబాదు బెంగుళూరురోడ్డు- నేషనల్ హైవే నెం. 7- 20 వ మైలు నుండి 50 వ మైలు వరకు రిసర్ ఫేసింగ్ నిర్మాణము కొరకు రిజిస్టర్ ఎ మరియు బి క్లాసు కంట్రాక్టర్లు మాత్రమే టెండరు పెట్టవలెను.
2. ఎస్టిమేటు విలువ బి. జి. రూ. 5, 13, 000
   కంట్రాక్టు విలువ ,, 97, 714
   ధరావతు రకం ,, 1, 955
3. పని ముగించవలసిన తేది 29-2-1955
4. టెండర్లు మరియు షెడ్యూలు ఫారములు, ఎక్జిక్యూటివ్ ఇంజనీయర్ పి. డబ్ల్యు. డి. ఆర్ అండ్ బి మహబూబ్‌నగరం జిల్లా కార్యాలయములో, పనిచేసే యేరోజైన 3-7-1954 తేది వరకు దొరుకగలవు.
5. టెండర్లు 5-7-1954 ఘం. 14 లోగా చేరవలెను. టెండర్లు 5-7-1954 ఘం. 15-30 లకు ఎక్జిక్యూటివ్ ఇంజనీయర్ గారిచే కంట్రాక్టర్లు లేక వారి ఏజంట్లయెదుట తెరువబడును.
6. ఇతర వివరములు ఎక్జిక్యూటివ్ ఇంజనీయర్ పి. డబ్ల్యు. డి. ఆర్ అండ్ బి కార్యాలయములో పనిచేసే యేరోజైన 3-7-1954 వరకు తెలిసికొనగలరు.

సం. ఎక్జిక్యూటివ్ ఇంజనీయర్.
పి. డబ్ల్యు. డి. ఆర్ అండ్ బి
మహబూబ్‌నగర్.

రాష్ట్రఉద్యోగ పరిస్థితి

కొన్ని అభివృద్ధిసూచనలు

హయిద్రాబాద్, జూన్ 23

గతమానంకన్నా ఈమానం ఉద్యోగపరిస్థితిలో కొంచెం అభివృద్ధి ఏర్పడింది. ఈ ప్రాంతంలోఉన్న మూడు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలు అందజేసిన సమాచారాన్నిబట్టి ప్రభుత్వం ప్రైవేటుసంస్థలురెండూకూడా స్థానిక ఎక్స్ఛేంజీలలో రిజిస్టరుచేయబడిన నిరుద్యోగులకు ఖాళీలను కల్పించడంలో మంచిఅభివృద్ధిని చూపించినవి.

ఈ ప్రాంతపు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీద్వారా స్థానిక అవసరాలు ఈదిగువజూపబడిన విభాగాలవారీగా తెలియజేయబడినవి.

కావలసినవారు:- 1. రేడియో ఇంజనీర్లు, 2. టర్నర్ ఆపరేటర్లు, 3. బోరింగ్ మిషన్ ఆపరేటర్లు, 4. రిట్రీడింగ్‌నిపుణులు, 5. క్రాంప్టన్ మిషిన్ ఇన్‌స్ట్రక్టర్లు, 6. పాటరీ ఫోర్‌మెన్, 7. టానింగ్ ఇన్‌స్ట్రక్టర్లు 8. ప్లేయర్లు.

ఎక్కువగాఉన్నవారు:- గ్రాడ్యుయేట్లు, పోస్టుగ్రాడ్యుయేట్లు- క్రొత్త గాతయారవుతున్నారు- 2. అండర్ గ్రాడ్యుయేట్లు, మెట్రిక్యులేట్లు, 3. నాన్‌మెట్రిక్యులేట్లు, 4. మాజీ సైనికులు- నిరక్షరాస్యులు, 5. నిపుణులు కాని కార్మికులు.

1954 సంవత్సరం మే మానములో ప్రభుత్వం, ప్రయివేటునంస్థలచేత ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలకు తెలియజేయబడిన ఖాళీలు 737. గడిచిన మానంలో ఎరుకపరచబడిన ఖాళీలు 600 మాత్రమే. గతమానంకన్నా ఈ మానం 137 ఖాళీలు ఎక్కువగా ఏర్పడినవన్నమాట. ప్రకటింపబడిన ఖాళీలలో 68 సెంట్రల్ రైల్వే- సికింద్రాబాదు డివిజన్- వి; 57 కేంద్రప్రభుత్వకార్యాలయాలవి, 572 రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలవి, 40 ప్రైవేటు సంస్థలతరఫున వచ్చినవి.

ఈనెల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీద్వారాజరిగిన నాన్ మిషన్ల సంఖ్య 2,420 గతమాన పునంఖ్య 2,058 మాత్రమే.

ఈ నెలలో 668 మందికి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ ఉద్యోగాలిప్పించింది. గడచినమాసంలో ఉద్యోగాలిప్పించబడినవారిసంఖ్య 587. ఉద్యోగాలు పొందినవారిలో 12 గురు కేంద్రప్రభుత్వ కార్యాలయాలనుండి డిస్చార్జిచేయబడినవారు. 175 మంది డిస్చార్జిచేయబడిన రాష్ట్రప్రభుత్వోద్యోగులు, 107 మంది మాజీసైనికోద్యోగులు 373 మంది తదితరులు. ఈ నెలలోజరిగిన నియామకాలు కొంతపరిశీలనచేసిచూస్తే రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలలో 555 మంది కేంద్రప్రభుత్వ కార్యాలయాలలో 77 మంది ప్రయివేటుసంస్థలలో 38 మంది ఈ విధంగా మొత్తం 633 మందికి ఉద్యోగాలు లభించినట్లు తెలుస్తున్నది.

ఈ నెలలో ఎంప్లాయ్ మెంటు ఎక్స్ఛేంజిసర్వీసును ఉపయోగపరచుకొంటున్న యజమానులసంఖ్య 140, 132 ప్రభుత్వ కార్యాలయాలు, 8. ప్రైవేటు సంస్థలు పోయిననెలలో వీరిసంఖ్య 98,87, ప్రభుత్వ కార్యాలయాలు 11 ప్రైవేటు సంస్థలు.

లైవ్‌రిజిస్టర్లు:-సమీక్షచేయబడుతూ ఉన్న నెల చివరిరోజునరకు ఉద్యోగాలుకోరుతున్నవారిసంఖ్య 16,481 పోయిన నెలాఖరువరకు వీరి సంఖ్య 18,444 లైవ్‌రిజిస్టరులో నమోదుచేయబడినవారిలో 84 నుండి డిస్చార్జిచేయబడిన కేంద్రప్రభుత్వోద్యోగులు 816 మంది తొలగించివేయబడిన రాష్ట్రప్రభుత్వోద్యోగులు, 1,171 మంది మాజీసైనికోద్యోగులు, 14,410 మంది ఇతరులు.

పశ్చిమ పాకిస్థాన్‌నుంచి వచ్చిన ముగ్గురు నిర్వాసితులకు సైఫాబాదు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీ స్థిరమైన ఉద్యోగాలనిప్పించింది. పోయిననెలలో ఈరకంగా ఇరువురికిమాత్రమే ఉద్యోగాలిప్పించడం జరిగింది.

తొలగించబడిన కేంద్ర ప్రభుత్వోద్యోగులు:- మే నెలలో 83 మంది తొలగించబడిన కేంద్రప్రభుత్వోద్యోగులు రిజిస్టరుచేయబడ్డారు. వారిలో 12 గురికి ఉద్యోగాలిప్పించడం జరిగింది. పోయిననెల సైఫాబాదు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి నలుగురినిమాత్రమే పనిలోనికి తీసుకొనగలిగింది. ఈనెలలో 12 గురికి పని చూపగలిగింది. మే నెలాఖరు వరకు లైవ్‌రిజిస్టరులోఉన్న తొలగించివేయబడిన కేంద్ర ప్రభుత్వోద్యోగులసంఖ్య 84.

బి. తొలగించివేయబడిన రాష్ట్రప్రభుత్వోద్యోగులు:- మేనెలలోరిజిస్టరు చేయబడిన రాష్ట్రప్రభుత్వోద్యోగులు 144 మంది. వారిలో 175 మందికి ఉద్యోగాలిప్పించబడినవి. గడిచినమానములో 246 మంది రిజిస్ట్రేషనుచేయిస్తే 136 మందికి మాత్రమే ఉద్యోగాలు ఇప్పించబడినవి. ఈ మే మాంసాంతం వరకు లైవ్‌రిజిస్టరులో ఇంకా 816 మంది తొలగించబడిన రాష్ట్రప్రభుత్వోద్యోగులు ఉన్నారు.

సి. మాజీ సైనికోద్యోగులు:- రిజిస్టరుచేయబడిన మాజీ సైనికోద్యోగుల సంఖ్య 222. వీరిలో 108 మందికి ఉద్యోగాలుదొరికినవి. పోయిననెలలో 237 మందిరిజిస్టరుచేయబడితే వారిలో 94 మందికి మాత్రమే ఉద్యోగాలు దొరికినవి. సమీక్షించబడుతున్న నెల ఆఖరురోజునాటికిరిజిస్టరులోచేర్చబడిన మాజీ సైనికోద్యోగుల సంఖ్య 1,171.

స్త్రీలకు ఉద్యోగిక సహాయము:- సైఫాబాదుఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీ కార్యాలయములోరిజిస్టరుచేయబడిన స్త్రీలు 10 మంది. ఇంకా బౌరంగాబాదులో 20 మంది, వరంగల్‌లో 5 గురు రిజిస్టరుచేయించినారు. వీరిలో ఎనమండుగురికిమాత్రమే సైఫాబాదు కార్యాలయం ఉద్యోగాలుచూపగలిగింది. సంచారక ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి కార్యకలాపం:- చిల్కలగూడ, లాలాగూడాలలోఉన్న కార్మికుల కాలనీలకు సైఫాబాదుసంచారక ఎక్స్ఛేంజిదళము వెళ్ళిఆప్రాంతమందు నివసిస్తున్నవారిని పైపువర్కర్లకొరకు రిజిస్టరుచేసింది. మొత్తం 17 దరఖాస్తులు రిజిస్టరుచేయబడ్డారు. వారిలో నలుగురు స్త్రీలుకూడ ఉన్నారు. దరఖాస్తుదార్లందరికీ వెంటనే ఉద్యోగాలిప్పించడమైనది.

నిమ్నజాతులవారికి ఉద్యోగాలు:- నిమ్నజాతులు వెనుకబడ్డ తరగతులకు చెందిన దరఖాస్తుదార్లు ఈ క్రిందివిధముగా ఉన్నారు:- సైఫాబాదులో 173 మంది, బౌరంగాబాదులో 9మంది వరంగల్‌లో 15 మంది. ఆయాఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలద్వారా ఈ క్రింద విధంగాఉద్యోగాలుఇప్పించబడమైనది. సైఫాబాదులో 135 మందికి బౌరంగాబాదులో 13 మందికి, వరంగల్‌లో ఇద్దరికి మే నెలాఖరు వరకు ఈ వర్గానికిచెందిన అభ్యర్థులు మొత్తం 1,075 మంది, సైఫాబాదులో 953 బౌరంగాబాదు 83, వరంగల్ 39, ఈ ప్రకారంగా ఆయాకార్యాలయాలలో లైవ్‌రిజిస్టరులో రిజిస్ట్రేషనుచేయించుకొని ఉద్యోగాలకోసంచూస్తూ ఉన్నారు.

వయోజనులశిక్షణ:- ఈ ప్రాంతానికి కేటాయించబడిన 304 సీట్లకు ఈ క్రింద సూచించబడిన ప్రకారముగా 208 మందిపౌరులు శిక్షణ పొందుతున్నారు. స్థానిక సాంకేతిక శిక్షణ కేంద్రాలు:-

1. కాచీగూడా సాంకేతిక శిక్షణ కేంద్రం 160, 2. హయిద్రాబాదు ప్రభుత్వ సాంకేతిక కళాశాల. 18, 3. హయిద్రాబాదురోడ్డు రవాణా శాఖ, 22, 4. హయిద్రాబాదు ఉస్మానియా (ప్రింటింగ్‌వర్క్స్), 1. 5. చెరంపేటు ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్, 7. మొత్తం 208.

తూర్పు పశ్చిమ పాకిస్థాన్లనుండి వచ్చినఇద్దరునిర్వాసితులు కాచీగూడా సాంకేతికశిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్నారు. మే నెలాఖరువరకు మాజీసైనికోద్యోగులు స్థానిక సాంకేతిక విద్యానంస్థలో శిక్షణపొందుతూ ఉండిరి. ఇంకా 50 మంది ముల్లేపల్లి సాంకేతికశిక్షణ కేంద్రానికి శిక్షణ కోసం పంపడానికి ప్రయత్నాలుసాగుతున్నవి.

శిక్షణ పూర్తిచేసినవారికి ఉద్యోగాలు:- సైఫాబాదు ప్రాంతీయ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి కృషిఫలితముగా శిక్షణ పూర్తిచేసిన క్రిందఅభ్యర్థులు ఎప్రెంటీసులుగా తీసుకొనబడినారు. జనరల్‌ఫిట్టరు 2, టర్నర్ 1, ఆటోమొబైల్ మెకానికులు 8. ఎలక్ట్రీషియన్లు, వడ్రంగులు 2, డ్రైవర్లు 4. ఈ దిగువ కేంద్రాలలో మేనెలలో 36 మంది మాజీ సైనికోద్యోగులు శిక్షణ పొందినారు. 1. బో ఆపరేటిక్ స్టోర్ కీపింగ్ క్వారీ 15, 2. గవర్నమెంటు ప్రింటింగ్ ప్రెస్ 17, 3. జీవన్ టెక్సు టైల్ మిల్స్ 2, 4. ఇండియన్ ఏర్‌లైన్సు కార్పొరేషను 2. మొత్తం 36.

ఇండియా పట్ల అమెరికా ఆసక్తి

ప్రాచీన ఔన్నత్యం- ప్రస్తుత దుస్థితి

3

ఇండియాలో దాదాపుఅన్నిరకాలైన వాతావరణ పరిస్థితులు, సైనర్గిక లక్షణాలు వున్నాయి. అక్కడఅనేకరకాల ప్రజలు,అనేక భాషలుమాటాడేవారు అనేకమతాలు అవలంబించేవారు ఉన్నారు. ఈవర్గాలవారి మధ్య నున్నవిపరీతవైరుధ్యాలనుబట్టి, ఒకరిమీద మరొకరికి ప్రభావాన్నిబట్టిభారతీయ జీవన విధానం నిర్ణయించబడుతూ వుంటుంది ఇండియాలోని అక్షరధిక సంఖ్యాకులు చాలా బీదవారు.

భారతీయ సంస్థలన్నీ ఆ దేశపు ప్రాచీన సంస్కృతి ననుసరించేరూపొందివున్నాయి. కాని వీటిపైన విదేశ సంస్కృతుల ప్రభావం ముఖ్యంగా బ్రిటిష్ సంస్కృతి ప్రభావం చాలా ఎక్కువగావున్నది. భారతీయ న్యాయ విధానంలో ఆంగ్లో సాక్సనుల సాధారణ న్యాయసూత్రాల సాంప్రదాయాలు చేర్చబడ్డాయి. ఇండియాలో ఇంగ్లీషు అధికారభాష.చాలాఎక్కువ చోట్ల చాలా ఎక్కువమంది ఈభాష మాట్లాడడం జరుగుతున్నది కూడాను.

భౌగోళికంగా చూస్తే కమ్యూనిస్టు గెరిల్లాయుద్ధాలుజరుగుతున్నఆగ్నేయ ఆసియా దేశాలకు, ఉద్రేకపూరితమైన జాతీయ భావాలుగల సమీప ప్రాచ్య దేశాలకు మధ్యలోవుంది ఇండియా.ఇండియాకు ఉత్తరాన కమ్యూనిస్టుచైనా,కమ్యూనిస్టు అధికారంకిందనున్న టిబెట్టువున్నాయి. ఇండియా రిపబ్లిక్ దేశీయ, విదేశీయ విధానాలు ఈఅంశాలను దృష్టిలో వుంచుకుని రూపొందించబడతాయి.

ఈదేశం పశ్చిమ యూరపు అంత విస్తీర్ణముంది.జనాభా 36 కోట్లమంది అనగా ప్రపంచ జనాభాలోఆరవవంతు మంది అన్నమాట. సాలీనా జనాభా 40 లక్షల మందిచొప్పున పెరుగుతున్నారు. ఇండియాను ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలలో ఈ జనాభా పెరుగుదల ఒకటి.ఈజనాభా నంతనూ పోషిస్తూ స్వతంత్రంగా వుండాలంటే ఇండియా ఇంకా ఎక్కువగా ఆహారపదార్థాలను ఉత్పత్తిచేయవలసివుంటుంది.

అతి పాచీన నాగరికతలలో ఇండియా నాగరికత ఒకటి. క్రీస్తుపూర్వం 3,000 సంవత్సరాల కాలం నాటికే ఇండియా వాయవ్య ప్రాంత ప్రజలకు నిలకడగా వ్యవసాయంచేయడం, లోహాలను ఉపయోగించడం, జంతువులను మచ్చికచేసుకుని పెంచడం తెలుసు.ఇండియాలోనికుతాలలో కల్లా ప్రధానమైన హిందూమతం ఈ నాడు ప్రజలు అవలంబిస్తూన్న మతాలలోకల్లా అత్యంత పురాతనమైనది.

సాంస్కృతిక వికాసానికి దోహదంచేయగల కొత్తకొత్త విషయాలన్నిటినో ప్రపంచానికి ఇండియా తెలియజేసింది. ఉదాహరణకు,అంకెలలోని సున్నను కనిపెట్టినవారుభారతీయులే. బౌద్ధమతం పుట్టుక ఇండియాలోనే ఆసియా అంతటు ఆ మతం వ్యాపించడం వల్ల దానితోపాటు భారతీయ సంస్కృతికి సంబంధించిన మత ప్రమేయంలేని తదితర అంశాలు కూడా ఆసియా అంతటా వ్యాపించాయి.

భారతీయసాహిత్యం స్వర్ణయుగాన్ననుభవించింది, 18 వ శతాబ్దంలో యూరపియన్ విద్వాంసులుసంస్కృత భాషను నేర్చుకున్నారు. దానితో, ప్రాచీన భారత దేశపు పవిత్ర విజ్ఞాన గ్రంథాలైన వేదాలను గురించి పాశ్చాత్యులు తెలుసుకొనడానికివీలుకలిగింది. అనేక మంత్ర తంత్రాలతో స్తుతిస్మృతులతో కూడినవి వేదాలు. తరతరాలుగా పండితులు వీటిని వల్లెవేస్తూ వచ్చారు. ఇలా అనేక శతాబ్దాలు గడచిన తరువాత, క్రీస్తుకు సుమారు 10 శతాబ్దాలకు పూర్వంవీటినిర్రాయడం జరిగింది.

వేదాలలో అంతటా కవిత్వం,నుడికారాలు, కథలు, గాథలు వెల్లికొల్లలుగా వున్నాయి. ఆధునిక భారతీయ రచయిత సర్‌రవీంద్రనాథ టాగూర్ 1913 లో నోబెల్ సాహిత్య బహుమానం పొందాడు.

భారతీయ సంగీతం మన సంగీతం లాగానే సప్తస్వరాలపైన ఆధారపడి వుంది. కాని, ఈరెండు రకాల సంగీతాలమధ్య కొన్ని తేడాలు కూడా లేకపోలేదు.అయినప్పటికి, పూర్వం కంటె తక్కువగానే వుంది. పెద్దపెట్టున ఆహారధాన్యాలను దిగుమతిచేసుకొనడంవల్లను, రేషనింగును సమర్థతతో అమలుజరపడంవల్లను,దేశములో క్షామం ఏర్పడకుండాతప్పింది. 1952 లో ఆహారధాన్యాల పరిస్థితి కొద్దిగా బాగుపడడం వల్ల దేశంలోని కొన్ని ప్రాంతాలలో కంట్రోలుఎత్తివేయడానికి వీలుకలిగింది.

నీటి వనరు లేకపోవడం ఆహారపు కొరతకు ముఖ్యకారణాలలో ఒకటి. వర్షాలను నమ్ముడానికి వీలులేకపోవడంవల్లను నీటిని నిల్వచేసే సదుపాయాలు, వ్యవసాయ సదుపాయాలు తగినన్ని లేకపోవడంవల్లను ఈనీటి కొరత ఏర్పడుతున్నది. ఇందుకుతోడు మరికొన్ని కారణాలుకూడావున్నాయి భూమినుంచి వీలయినంత ఎక్కువ పంట తీయడం జరగడంలేదు. అధునాతన వ్యవసాయ పరికరాలుగాని అధునాతన వ్యవసాయ పద్ధతులుగాని తగినంతగా ఉపయోగించబడడంలేదు. పంటభూముల పెరుగుదలకంటె జనాభా అభివృద్ధి సాలీనా చాలా ఎక్కువగా వుంటున్నది.

బంగారంవంటి భూమి చవుకు పట్టడంవల్లను, తదర కారణాల వల్లను నిరుపయోగమై పోతున్నది. నిరంకుశవు కౌలుదారీ విధానం కూడా పంటల తరుగుకు ముఖ్యకారణాలలో ఒకటి. కొన్ని కొన్ని చోట్ల మొత్తం పంటలో నూటికి 50 మొదలు 60 వంతులవరకు కౌలుకింద వసూలు చేయబడుతున్నది. ఈకారణంగా రైతులకు పంటల పెంపుదలకు అధికంచేయాలనే ఉత్సాహమే జనించడంలేదు. ఒక్కొక్కరైతు సేద్యంచేస్తున్న భూమి ఖండాలు కూడా చాలాకొద్దిపాటివి. వ్యవసాయం సమర్థతతో జరుగకపోవడానికి ఇది మరొక కారణం.

ఆహార పదార్థాలలోపాన్ని భర్తీ చేసుకొనడానికి ఇండియా తీవ్రంగా కృషిచేస్తున్నది. బంజరు భూములను సాగులోనికి తీసుకురావడం ఉన్న భూములలో ఇంకా ఎక్కువ పంటలు పండించడం జరుగుతున్నది. బాగా నేలలోనికి వేళ్ళు పాతుకుని భూమిని పాడుచేసే బలమైన గడ్డి మొక్కలను భారీ యంత్రసామగ్రి సహాయంతో పీకివేసి ఆభూములను సాగులోనికి తెస్తున్నారు. ఇటువంటి కార్యక్రమం వల్ల సాలీనా 2 లక్షల 50 వేల ఎకరాలు అదనంగా సాగులోనికి వస్తున్నది.

ఉత్తమ వ్యవసాయ విధానాలను రైతులకు నేర్పడానికి వాటిని ఆచరణలో పెట్టించడానికి కృషిజరుగుతున్నది. రైతులకు ఉత్తమ వ్యవసాయ పద్ధతులపట్ల ఉత్సాహాన్ని పెంపొందించడానికి కూడా శ్రద్ధతీసుకొనబడుతున్నది. కౌలుదారీ షరతులు రైతులకు ప్రయోజనకరంగా వుండేటట్లు చేయడానికి ప్రదేశ ప్రభుత్వాలుకృషి చేస్తున్నాయి.

చిన్నచిన్న ఖండాలుగా విభజించబడిన భూసమస్యను పరిష్కరించడానికి శాసనాలు చేయబడుతున్నాయి.

గుల్బర్గాజిల్లా ఆబ్కారీ సూపరింటెండెంటు కార్యాలయము

ప్రకటన

గుల్బర్గా జిల్లాలోగల ఆబ్కారీ దుకాణాలు, ఆబ్కారీకి సంబంధించిన మామూలాలన్నీ 1364 ఫసలీ (1954-55 సం.) కొరకుగాను ఈ దిగువ సూచించబడిన స్థానాలలో ఆయా తేదీలలో హర్రాజు చేయబడగలవు:-

హర్రాజు స్థలము	తేది	ఆబ్కారీ దుకాణాలు గల తాలూకాలు.
గుల్బర్గా కేంద్రము	జూలై 15 నుండి 17, 1954 వరకు	గుల్బర్గా, 2. అలంద్, 3. అఫ్జల్‌పూర్.
యాద్గీర్ కేంద్రము	జూలై 19 నుండి 21, 1954 వరకు	1. యాద్గీర్, 2. జెవర్గీ, 3. షాపూర్. 4. షోరాపూర్.
తాండూరు కేంద్రము	జూలై 22 నుండి 25, 1954 వరకు	1. తాండూరు, 2. కోడంగల్, 3. సేడం, 4.చిత్తాపూర్, 5.చించోలి

హర్రాజు నియమాలు, నిబంధనలు, దుకాణాల పట్టికలు, లైసెన్సులు మొదలగునవి ఆబ్కారీ సూపరింటెండెంటు కార్యాలయంనుండి అయినా లేక ఇనస్పెక్టర్లు, సబ్ ఇనస్పెక్టర్ల కార్యాలయాల నుండి అయినా పొందవచ్చును.

నేడే 6-30 గం॥ గొప్ప విడుదల.

జయంత్ దేశాయ్ వారి

"మిస్. మాల"

తారలు: వై. జయంతిమాల, కిషోర్ కుమార్, జీవన్, బిపిన్‌గుప్త, ఆగ, మరియు శ్యామ్‌సన్ మొ॥

ప్రభాత్- హైద్రాబాద్ ○ మినర్వా- సికింద్రాబాద్.

ఫిలిమ్ షో రిలీజ్.

EDITED PRINTED AND PUBLISHED BY N. NAROTHAM REDDY M.A., FOR THE GOLKONDA PUBLICATIONS LTD., AT GOLKONDA PRESS, HYDERABAD.